E-KABURU E-PAPER

# ఈ-కబురు

ఎల్లప్పుడూ విశ్వసనీయ సమాచారం


@ekaburu.com

(తేదీ) 08-07-2025 (వారం) మంగళవారం హైదరాబాద్ పేజీలు–6 e-kaburu.com



ఈ నెల 10న తెలంగాణ మంత్రివర్గ సమావేశం

» 2లో



## డిజిటల్‌గా జనాభా లెక్కలు.. ప్రజలు స్వయంగా నమోదు చేసుకునే ఛాన్స్!

ఈ కబురు: ఈసారి జనాభా లెక్కల డేటా చాలా త్వరగానే విడుదల చేస్తామని రిజిస్ట్రార్ జనరల్ ఆఫీసు, సెన్సస్ కమిషనర్ ఆఫ్ ఇండియా చెప్పారు. ఈసారి జనాభా లెక్కల ప్రక్రియను మొట్టమొదటిసారి డిజిటల్‌గా చేపట్టనున్నామని, రెండు దశల్లో ఈ ప్రక్రియ సాగుతుందని 'సెన్సస్ ఇండియా 2027' అనే ఎక్స్ హ్యాండిల్ ద్వారా అధికారులు ప్రకటించారు. వచ్చే ఏప్రిల్ నుంచి హౌస్ లిస్టింగ్, హౌసింగ్ సెన్సస్ మొదలవుతుందని, జనాభా లెక్కలు ఫిబ్రవరి 2027న జరుగుతాయని ప్రభుత్వం తెలిపింది.

తరువాయి 2లో



## బ్రిక్స్‌ను కొత్త మార్గంలో నడిపిస్తాం..

### కొత్త రూపం అందిస్తాం: మోడీ




ఈ కబురు: వచ్చే ఏడాది బ్రిక్స్‌కు కొత్త రూపం ఇచ్చేందుకు భారత్ ప్రయత్నిస్తుందని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. బ్రెజిల్‌లోని రియో డి జనీరోలో జరుగుతున్న 17వ బ్రిక్స్ సదస్సు చివరి రోజున ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. 2026లో భారత్‌లోనే బ్రిక్స్ సదస్సు జరగనుంది. ఈ నేపథ్యంలో బ్రెజిల్ నుంచి బ్రిక్స్ నాయకత్వాన్ని భారత్ అందుకోనుంది. ఈ క్రమంలోనే మోడీ ఈ వ్యాఖ్యలు చేశారు. 'బ్రిక్స్‌ను మా ప్రెసిడెన్సీలో కొత్త మార్గంలో నడిపించే ప్రయత్నం చేస్తాం. బ్రిక్స్ అంటే బిల్డింగ్ రెసిలియన్స్ అండ్ ఇన్నొవేషన్ ఫర్ కోఆపరేషన్ అండ్ సస్టయినబిలిటీ అని అర్థం వచ్చేలా చేస్తాం. మా జీ20 చైర్మన్‌షిప్‌లో గ్లోబల్ సౌత్ సమస్యలకు ప్రాధాన్యత ఇచ్చినట్లే.. బ్రిక్స్‌ను కూడా మానవీయ కోణంలో ముందుకు తీసుకెళ్తాం' అని చెప్పారు.
పర్యావరణం, సీవోపీ, గ్లోబల్ హెల్త్‌పై జరిగిన సెషన్‌లో మాట్లాడిన మోడీ.. కరోనా మహమ్మారి తర్వాత ప్రపంచ ఆర్థిక వ్యవస్థ రికవరీని ప్రస్తావించారు. అలాగే ప్రపంచానికి హాని చేసే శత్రువులను ఓడించడానికి అందరూ చేతులు కలపాలని పిలుపునిచ్చారు. 'వైరసులకు వీసాలు అక్కర్లేదని కొవిడ్ ప్యాండెమిక్ నిరూపించింది. అలాగే ఇలాంటి సమస్యలకు సమాధానాలు కూడా వ్యక్తుల పాస్‌పోర్టులు చూసి ఎంపిక చేసుకోకూడదు. అందరూ ఎదుర్కొనే సవాళ్లను కలిసి ఎదుర్కొంటేనే విజయం సాధిస్తాం' అని చెప్పారు.

తరువాయి 2లో

## రాబోయే ఎన్నికల్లో మహిళలకు 60 సీట్లు కేటాయిస్తాం..



ఈ కబురు: ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవంతో తెలంగాణ రాష్ట్రం హరితవనం కావాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఇవాళ రాజేంద్రనగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయ పరిధిలోని బొటానికల్ గార్డెన్‌లో సీఎం రేవంత్ రెడ్డి వన మహోత్సవం-2025ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ఓ రుద్రాక్ష మొక్కను నాటి అనంతరం ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను తిలకించారు. ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన సభలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..

తరువాయి 2లో

## కేంద్ర మంత్రితో సీఎం రేవంత్ రెడ్డి భేటీ..

### క్రీడా యూనివర్సిటీపై చర్చ




ఈ కబురు: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , రాష్ట్ర ఎంపీల బృందంతో కలిసి ఢిల్లీ లో పర్యటిస్తున్నారు. రెండు రోజులు ఈ పర్యటనలో భాగంగా రోజు మధ్యాహ్నం కేంద్ర మంత్రి మన్సుఖ్ మాండవీయ తో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు.

తరువాయి 2లో

సీక్రెట్‌గా క్రికెట్ ఆడి.. కష్టాలకు ఎదురొడ్డి.. ఎడ్జ్‌బాస్టన్ హీరో ఆకాశ్ దీప్ స్టోరీ ఇదీ

» 6లో




ప్రభాస్ పక్కన మరోసారి తమన్నా.. కాకపోతే చిన్న ట్విస్ట్!

» 5లో



రూ.17 కోట్ల ఐపీఓకు 646 రెట్ల సబ్‌స్క్రిప్షన్!

» 4లో




## వరదల్లో 82కు పెరిగిన మృతుల సంఖ్య



**ఈ కబురు: అమెరికాలోని టెక్సాస్‌లో వరదలు అందరి జీవితాలను అతలాకుతలం చేశాయి. ఆకస్మిక వరదలు విధ్వంసం సృష్టించడంతో 82 మంది మరణించారు.**

మరెంతోమంది గల్లంతయ్యారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ దీన్ని ' 100 ఏళ్లలోనే అతిపెద్ద విపత్తు' అని అన్నారు. వరద ప్రభావిత ప్రాంతాలను శుక్రవారం(జూలై 11) సందర్శిస్తానని చెప్పారు. టెక్సాస్‌లోని కేర్ కౌంటీ, టెక్సాస్ హిల్ కంట్రీలలో ఏర్పాటు చేసిన వేసవి శిబిరాలు వరదల్లో కొట్టుకుపోవడం వల్ల, ఆయా ప్రాంతాల్లో 68 మంది మృతదేహాలు లభ్యమయ్యాయి. వీరిలో 28 మంది పిల్లలే ఉండటం విషాదకరమని పోలీసు అధికారులు తెలిపారు. అలాగే ట్రావిస్, బుర్నెట్, కెండాల్, టోమ్ గ్రీన్, విలియమ్సన్ కౌంటీలలోనూ 10 మంది వరకు చనిపోయినట్టు సమాచారం.

టెక్సాస్ హిల్ కంట్రీ నది వద్ద ఏర్పాటు చేసిన వేసవి శిబిరానికి వచ్చిన 10 మంది బాలికలు, ఒక వ్యక్తి ఆచూకీ ఇంకా తెలియాల్సి ఉందని పోలీసులు ప్రకటించారు. వారి క్యాబిన్లు వరదల్లో కొట్టుకుపోయింది. వారందరి కోసం నిరంతరాయంగా సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతోందని అధికారులు వెల్లడించారు. వరదల వల్ల సెంట్రల్ టెక్సాస్ ప్రాంతం సమస్యాత్మకంగా మారింది. అందువల్లే సహాయక చర్యలకు ఇబ్బందిగా మారిందని అధికారులు తెలిపారు.

తరువాయి 2లో



సిగాచి ప్రమాదంపైన సమగ్ర విచారణ జరపాలి

» 2లో



కేటాయించిన శాఖలపై మంత్రి వాకిటి శ్రీహరి అసంతృప్తి

» 2లో

## మీ దగ్గర రూ.23 లక్షలు ఉంటే చాలు..

### గోల్డెన్ వీసాతో దుబాయ్‌లో హ్యాపీగా సెటిల్ అవ్వొచ్చు




తరువాయి 3లో

## బ్రిక్స్ అనుకూల దేశాలపై 10 శాతం అదనపు టారిఫ్: ట్రంప్ వార్నింగ్

» 4లో





ఈ నెల 14 నుండి కరెంటోళ్ల నిరవధిక సమ్మె

» 3లో

మొదటి పేజీ తరువాయి

# బ్రిక్స్‌ను కొత్త మార్గంలో నడిపిస్తాం..కొత్త రూపం అందిస్తాం: మోడీ



ఈ కబురు: వచ్చే ఏడాది బ్రిక్స్‌కు కొత్త రూపం ఇచ్చేందుకు భారత్ ప్రయత్నిస్తుందని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. బ్రెజిల్‌లోని రియో డి జనీరోలో జరుగుతున్న 17వ బ్రిక్స్ సదస్సు చివరి రోజున ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. 2026లో భారత్‌లోనే బ్రిక్స్ సదస్సు జరగనుంది. ఈ నేపథ్యంలో బ్రెజిల్ నుంచి బ్రిక్స్ నాయకత్వాన్ని భారత్ అందుకోనుంది. ఈ క్రమంలోనే మోడీ ఈ వ్యాఖ్యలు చేశారు. 'బ్రిక్స్‌ను మా ప్రెసిడెన్సీలో కొత్త మార్గంలో నడిపించే ప్రయత్నం చేస్తాం. బ్రిక్స్ అంటే బిల్డింగ్ రెసిలియన్స్ అండ్ ఇన్నొవేషన్ ఫర్ కోఆపరేషన్ అండ్ సస్టయినబిలిటీ అని అర్థం వచ్చేలా చేస్తాం. మా జీ20 చైర్మన్‌షిప్‌లో గ్లోబల్ సౌత్ సమస్యలకు ప్రాధాన్యత ఇచ్చినట్లే.. బ్రిక్స్‌ను కూడా మానవీయ కోణంలో ముందుకు తీసుకెళ్తాం' అని చెప్పారు.

పర్యావరణం, సీవోపీ, గ్లోబల్ హెల్త్‌పై జరిగిన సెషన్‌లో మాట్లాడిన మోడీ.. కరోనా మహమ్మారి తర్వాత ప్రపంచ ఆర్థిక వ్యవస్థ రికవరీని ప్రస్తావించారు. అలాగే ప్రపంచానికి హాని చేసే శత్రువులను ఓడించడానికి అందరూ చేతులు కలపాలని పిలుపునిచ్చారు. 'వైరసులకు వీసాలు అక్కర్లేదని కొవిడ్ ప్యాండెమిక్ నిరూపించింది. అలాగే ఇలాంటి సమస్యలకు సమాధానాలు కూడా వ్యక్తుల పాస్‌పోర్టులు చూసి ఎంపిక చేసుకోకూడదు. అందరూ ఎదుర్కొనే సవాళ్లను కలిసి ఎదుర్కొంటేనే విజయం సాధిస్తాం' అని చెప్పారు.

అంతకుముందు టెక్నాలజీకి సంబంధించిన సెషన్‌లో ఏఐపై భారత వైఖరిని కూడా ఆయన స్పష్టంచేశారు. 'భారత్‌లో మానవ విలువలు, సామర్థ్యాలను మరింత పెంచడానికి ఉపయోగపడే సాధనంగా ఏఐని చూస్తున్నాం. అందరికీ ఏఐ అందుబాటులో ఉండాలనే నినాదంతో ముందుకెళ్తున్నాం. ఏఐపై గవర్నెన్స్ ఉండటం, ఆందోళనలపై చర్యలు తీసుకోవడంతోపాటు ఇన్నొవేషన్‌కు కూడా సమాన ప్రాధాన్యం ఇవ్వాలని మేం నమ్ముతున్నాం' అని వెల్లడించారు.

ఈ క్రమంలోనే పలు దేశాలతో మోడీ ద్వైపాక్షిక చర్చలు చేపట్టారు. క్యూబా అధ్యక్షుడు మిగుల్ డియాజ్ కానెల్ బెర్మ్యూడెజ్, మలేసియా ప్రధాని అన్వర్ ఇబ్రహీం, ఉరుగ్వే ప్రెసిడెంట్ యామండూ ఒర్సి, బొలీవియా అధ్యక్షుడు లూయిస్ ఆల్బర్టో ఆర్సె కాటకోరాలతో మోడీ విడివిడిగా భేటీ అయ్యారు. వాణిజ్య బంధాలు, డిజిటల్ టెక్నాలజీ, క్రిటికల్ మినరల్స్, ఆరోగ్యం, అంతరిక్షం తదితర రంగాల్లో సహకారం గురించి ఈ దేశాలతో చర్చలు జరిపినట్లు మోడీ తెలిపారు. 17వ బ్రిక్స్ సదస్సు ముగిసిన తర్వాత రెండ్రోజుల పాటు బ్రెజిల్‌లో మోడీ పర్యటించనున్నారు. మంగళవారం నాడు అల్వొరాడో ప్యాలెస్‌ను సందర్శించనున్నారు. అనంతరం బ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ ఇనాషియో లూలా డా సిల్వతో డెలిగేషన్ స్థాయి చర్చల్లో పాల్గొంటారు. ఈ చర్చల అనంతరం ఒప్పందాలపై ఇరుదేశాల నేతలు సంతకాలు చేస్తారని తెలుస్తోంది.

మొదటి పేజీ తరువాయి

## డిజిటల్‌గా జనాభా లెక్కలు.. ప్రజలు స్వయంగా నమోదు చేసుకునే ఛాన్స్!



ఈ కబురు: ఈసారి జనాభా లెక్కల డేటా చాలా త్వరగానే విడుదల చేస్తామని రిజిస్ట్రార్ జనరల్ ఆఫీసు, సెన్సస్ కమిషనర్ ఆఫ్ ఇండియా చెప్పారు. ఈసారి జనాభా లెక్కల ప్రక్రియను మొట్టమొదటిసారి డిజిటల్‌గా చేపట్టనున్నామని, రెండు దశల్లో ఈ ప్రక్రియ సాగుతుందని 'సెన్సస్ ఇండియా 2027' అనే ఎక్స్ హ్యాండిల్ ద్వారా అధికారులు ప్రకటించారు. వచ్చే ఏప్రిల్ నుంచి హౌస్ లిస్టింగ్, హౌసింగ్ సెన్సస్ మొదలవుతుందని, జనాభా లెక్కలు ఫిబ్రవరి 2027న జరుగుతాయని ప్రభుత్వం తెలిపింది. ఈ క్రమంలో ప్రజలు తమకు తామే జనాభా లెక్కల్లో నమోదు చేసుకునే అవకాశం ఉంటుందని, కావాలనుకున్న వారు ఈ ఆప్షన్ ఉపయోగించుకోవచ్చని వెల్లడించింది. అలాగే ఈసారి జనాభా లెక్కల డేటాను ఇంగ్లీషు, హిందీ, స్థానిక భాషల్లో మొబైల్స్ యాప్స్ ద్వారా సేకరిస్తారని, అధికారులు కూడా సొంత ఆండ్రాయిడ్, యాపిల్ మొబైల్స్‌లో డేటా కలెక్ట్ చేస్తారని పేర్కొంది.జనాభా లెక్కల ప్రక్రియను ఆధునికీకరించడంలో ఇది తొలి అడుగని, ఈ డేటాను ఎలక్ట్రానికల్‌గా సెంట్రల్ సర్వర్‌కు పంపుతామని, కావున జనాభా లెక్కలు కూడా గతంతో పోలిస్తే వేగంగా అందుబాటులో ఉంటాయని ప్రభుత్వం చెప్పింది. సాధారణంగా డేటా అనాలసిస్ చేయాల్సిన కారణంగా జనాభా లెక్కల ప్రక్రియ పూర్తయిన రెండు, మూడేళ్ల తర్వాత డేటా విడుదలవుతుంది. అయితే ఈసారి డిజిటల్ ప్రక్రియ వల్ల ఈ డేటా చాలా త్వరగానే విడుదలవుతుందని తెలుస్తోంది.

మొదటి పేజీ తరువాయి

# రాబోయే ఎన్నికల్లో మహిళలకు 60 సీట్లు కేటాయిస్తాం.. సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు




ఈ కబురు: ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవంతో తెలంగాణ రాష్ట్రం హరితవనం కావాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఇవాళ రాజేంద్రనగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయ పరిధిలోని బొటానికల్ గార్డెన్‌లో సీఎం రేవంత్ రెడ్డి వన మహోత్సవం2025ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ఓ రుద్రాక్ష మొక్కను నాటి అనంతరం ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను తిలకించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం చేపడుతోన్న వన మహోత్సవంతో తెలంగాణ హరిత వనం కావాలని ఆకాంక్షించారు. మనం చెట్టును కాపాడితే.. చెట్టు మనల్ని కాపాతుందని అన్నారు. ఈ ఏడాది 18.03 కోట్ల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నామని పేర్కొన్నారు.తల్లులు మొక్కలు నాటితే పిల్లలను చూసుకున్నట్లే చూసుకుంటారని తెలిపారు. రాష్ట్రంలో ప్రతి తల్లి తమ ఇంట్లో రెండు చెట్లను పెంచాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దే కార్యక్రమం చేపట్టామని, పెద్ద పెద్ద కార్పొరేట్ కంపెనీల్లో మహిళల చేత ఇందిరా శక్తి క్యాంటీన్లను ఏర్పాటు చేయించామని అన్నారు. మహిళ సంఘాల చేత బస్సులు కొనుగోలు చేయించి..ఆర్టీసీలో అద్దెకు తీసుకున్నామని వివరించారు. అదేవిధంగా స్వయం సహాయక సంఘాల్లో కోటి మంది మహిళలను చేర్చాలేని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ఒకప్పుడు సోలార్ పవర్ ప్రాజెక్టులు అంబానీ, అదానీ వంటి వారే ఏర్పాటు చేసేవారని.. త్వరలోనే మహిళలు సోలార్ పవర్ ప్రాజెక్టులు ఏర్పాటు చేసుకునే అవకాశం కల్పిస్తామని పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం మహిళలను చిన్నచూపు చూసిందని ఆరోపించారు. పదేళ్ల కాలంలో మంత్రి వర్గంలో ఒక్క మహిళలకుకూడా చోటు దక్కలేదని అన్నారు. మహిళలు ఆర్థికంగా బలపడటానికి, వ్యాపారాలు పెట్టుకునేందుకు ఈ సంవత్సరం రూ.21 వేల కోట్లు మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ ఇచ్చామని గుర్తు చేశారు. ఆడబిడ్డలను అగ్రభాగన నిలపాలన్నదే ప్రభుత్వ ఆకాంక్ష అని అన్నారు.

ఆ ఘనత ఒక్క ఇందిరమ్మకే దక్కింది..

ఇందిరమ్మ ఇళ్లు, ఇళ్ల పట్టాలు, రేషన్ కార్డులు, అసైన్డ్ భూములు, పోడు భూములు పట్టాలు ఇచ్చిన ఘనత ఒక్క ఇందిరా గాంధీకే దక్కిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రాజీవ్ గాంధీ స్థానిక సంస్థల్లో మహిళా రిజర్వేషన్లు తేవడం వల్లే నేడు గద్వాల విజయలక్ష్మి, శ్రీలతలు మేయర్, డిప్యూటీ మేయర్ అయ్యారని అన్నారు. త్వరలో అసెంబ్లీ ఎన్నికల్లోనూ మహిళా రిజర్వేషన్ రాబోతున్నాయని 153కు పెరగబోయే సీట్లలో 33 శాతం అంటే 51 సీట్లుకు అదనంగా మరో తొమ్మిది సీట్లు కలిపి మొత్తం 60 ఎమ్మెల్యే సీట్లు మహిళలకు ఇచ్చే బాధ్యత తాను తీసుకుంటానని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## ఈ నెల 10న తెలంగాణ మంత్రివర్గ సమావేశం



**ఈ కబురు,హైదరాబాద్: జులై 10న రాష్ట్ర మంత్రివర్గ సమావేశం నిర్వహించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. సచివాలయంలో మధ్యాహ్నం రూ.2 గంటలకు కేబినెట్ సమావేశం జరగనుంది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు.**

**స్థానిక సంస్థల ఎన్నికలపై హైకోర్టు ఇచ్చిన తీర్పు, రిజర్వేషన్ల ఖరారు, రాజీవ్ యువ వికాసం స్కీమ్, బనకచర్ల అడ్డుకోవడంపై స్టేట్ యాక్షన్ ప్లాన్, ప్రభుత్వ స్కూళ్ల పరిస్థితి, అడ్మిషన్లు, ఇన్ ఫ్రాస్ట్రక్చర్లు, మెడికల్ కాలేజీల స్థితిగతులు, డ్రగ్స్ నియంత్రణ, సన్నబియ్యం పంపిణీ తదితర అంశాలపై చర్చించే అవకాశం ఉన్నది. ప్రతినెలా 2 సార్లు షెడ్యూల్ ప్రకారం కేబినెట్ భేటీ కావాలని గత కేబినెట్ లోనే నిర్ణయించిన సంగతి తెలిసిందే. తర్వాతి మంత్రివర్గ భేటీ ఎప్పుడు ఉంటుందనేది ముందే షెడ్యూల్ ఫిక్స్ అవుతుంది. ఇందుకు సంబంధించిన ఎజెండాలు ప్రిపేర్ అవుతాయి. దీంతో మంత్రులు కూడా తమ షెడ్యూల్‌ను ఈజీగా ఫిక్స్ చేసుకోవచ్చు. ఇప్పటి దాకా టైమ్, సందర్భం, వెసులుబాటును బట్టి కేబినెట్ సమావేశాలు నిర్వహించారు.**

# కేంద్ర మంత్రితో సీఎం రేవంత్ రెడ్డి భేటీ.. క్రీడా యూనివర్సిటీపై చర్చ

ఈ కబురు: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , రాష్ట్ర ఎంపీల బృందంతో కలిసి ఢిల్లీ లో పర్యటిస్తున్నారు. రెండు రోజులు ఈ పర్యటనలో భాగంగా రోజు మధ్యాహ్నం కేంద్ర మంత్రి మన్సుఖ్ మాండవీయ తో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. ఈ సమావేశంలో సీఎం తో పాటు ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్, మాజీ ఎంపీ జితేందర్రెడ్డి ఉన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రితో తెలంగాణలో ఏర్పాటు చేయనున్న క్రీడా యూనివర్సిటీ పై చర్చించారు. అలాగే ఖేలో ఇండియా యూత్ గేమ్స్ నిర్వహణపై కూడా సీఎం రేవంత్ రెడ్డి మన్సుఖ్ మాండవీయ తో చర్చించినట్లు తెలుస్తోంది.

ఈ సమావేశం అనంతరం కేంద్రమంత్రులు అమిత్షా, జేపీ నడ్డా, మనోహర్లాల్ ఖట్టర్తోనూ భేటీ కానున్న సీఎం రేవంత్ రెడ్డి ఎంపీ బృందం బేటీ కానున్నారు. హైదరాబాద్ మెట్రో రైల్ రెండో దశ విస్తరణ పనులకు సంబంధించి , రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణాలకు కేంద్ర స్థాయిలో మద్దతు పొందడమే లక్ష్యంగా చర్చలను జరపనున్నారు. అలాగే వర్షాకాలం పంటలు సాగు ప్రారంభమైన నేపథ్యంలో రాష్ట్రంలో యూరియా, ఎరువుల కొరతపై కేంద్ర మంత్రి జేపీ నడ్డా ను సీఎం రేవంత్ కలవనున్నారు. రసే అవకాశమున్నట్లు తెలుస్తోంది.



## కేటాయించిన శాఖలపై మంత్రి వాకిటి శ్రీహరి అసంతృప్తి




ఈ కబురు,హైదరాబాద్: తనకు కేటాయించిన శాఖలపై మంత్రి వాకిటి శ్రీహరి అసంతృప్తి వ్యక్తం చేశారు. పదేళ్లలో ఆగమైన శాఖలను తనకు ఇచ్చారని అన్నారు. ఐదు శాఖలూ ఆగమాగంగానే ఉన్నాయన్నారు. సోమవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ.. 'ఇది అదృష్టమో.. దురదృష్టమో తెలియదు. పశుసంవర్ధక శాఖ గందరగోళంగా ఉంది. యువజన సర్వీసులు ఇస్తే నేనేం చేసుకోవాలి? గొర్రెలు, బర్రెలు ఇస్తే ఏం చేసుకోవాలి?''అని అన్నారు.

అంతకుముందు కరీంనగర్‌లో క్రీడా పాఠశాలలో ఏర్పాటు చేసిన సభలో మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ.. క్రీడా పాఠశాలల అంతర్గత పోటీలు నిర్వహిస్తామని వెల్లడించారు. కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో సింథటిక్ ట్రాక్ ఏర్పాటు చేస్తామన్నారు. కబడ్డీ, హ్యాండ్ బాల్ కోర్టుల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. హకీంపేట్, కరీంనగర్, ఆదిలాబాద్‌లో క్రీడా పాఠశాలలు ఏర్పాటు చేస్తామన్నారు. కరీంనగర్ క్రీడా పాఠశాలను ఇంటర్ వరకు అప్‌గ్రేడ్ చేస్తామని చెప్పారు.

మొదటి పేజీ తరువాయి

# సిగాచి ప్రమాదంపైన సమగ్ర విచారణ జరపాలి



రాష్ట్రంలో ఉన్న అన్ని పరిశ్రమలపై భద్రతా తనిఖీలు చేయాలని సీపీఐ మాజీ ఎంఎల్ఏ చాడ వెంకటరెడ్డి డిమాండ్‌చేశారు. సోమవారం సీపీఐ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియా తో మాట్టాడారు. సంగారెడ్డి జిల్లా కాచమైలారం వద్ద గల సిగాచి పరిశ్రమలో జరిగిన ప్రమాదం అత్యంత దురదృష్టకరం అని అన్నారు. సిగాచి ప్రమాదంపైనా ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఘటనలో ఇప్పటి వరకు 41 మంది కార్మికులు మరణించడం ఘోర మైన ఘటన అని చాడ వెంకట్ రెడ్డి అన్నారు.ఇది పూర్తిగా మానవ తప్పిదమేనని పేర్కొన్నారు. మారిన పరిస్థితులకు అనుగుణంగా యాజమాన్యం అధునాతనమైన పరికరాలు తీసుకు రాలేదనేది అర్థమవుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఒక పరిశ్రమలో ఇంత మంది కార్మికులు చనిపోవడం మొదటి సారి అని చాడ వెంకట్ రెడ్డి అన్నారు. ఈ ఘటనను అనుభవంగా తీసుకొని అయిన రాష్ట్రంలోని అన్ని ఫ్యాక్టరీలపై సేఫ్టీ తనిఖీలు చేయాలన్నారు. ఈ ఘటనపై సమగ్రమైన విచారణ చేపడితే వాస్తవాలు వెలుగు చూస్తాయని ప్రభుత్వాన్ని కోరుతున్నానన్నారు. సిగాచి ప్రమాదంలో చనిపోయిన కార్మికులకు సంతాపాన్ని వారి కుటుంబాలకు సానుభూతిని తెలియజేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# వరదల్లో 82కు పెరిగిన మృతుల సంఖ్య



ఈ కబురు: అమెరికాలోని టెక్సాస్‌లో వరదలు అందరి జీవితాలను అతలాకుతలం చేశాయి. ఆకస్మిక వరదలు విధ్వంసం సృష్టించడంతో 82 మంది మరణించారు. మరెంతోమంది గల్లంతయ్యారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ దీన్ని ' 100 ఏళ్లలోనే అతిపెద్ద విపత్తు' అని అన్నారు. వరద ప్రభావిత ప్రాంతాలను శుక్రవారం(జూలై 11) సందర్శిస్తానని చెప్పారు. టెక్సాస్‌లోని కేర్ కౌంటీ, టెక్సాస్ హిల్ కంట్రీలలో ఏర్పాటు చేసిన వేసవి శిబిరాలు వరదల్లో కొట్టుకుపోవడం వల్ల, ఆయా ప్రాంతాల్లో 68 మంది మృతదేహాలు లభ్యమయ్యాయి. వీరిలో 28 మంది పిల్లలే ఉండటం విషాదకరమని పోలీసు అధికారులు తెలిపారు. అలాగే ట్రావిస్, బుర్నెట్, కెండాల్, టోమ్ గ్రీన్, విలియమ్సన్ కౌంటీలలోనూ 10 మంది వరకు చనిపోయినట్టు సమాచారం.టెక్సాస్ హిల్ కంట్రీ నది వద్ద ఏర్పాటు చేసిన వేసవి శిబిరానికి వచ్చిన 10 మంది బాలికలు, ఒక వ్యక్తి ఆచూకీ ఇంకా తెలియాల్సి ఉందని పోలీసులు ప్రకటించారు. వారి క్యాబిన్లు వరదల్లో కొట్టుకుపో యింది. వారందరి కోసం నిరంతరాయంగా సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతోందని అధికారులు వెల్లడించారు. వరదల వల్ల సెంట్రల్ టెక్సాస్ ప్రాంతం సమస్యాత్మకంగా మారింది. అందువల్లే సహాయక చర్యలకు ఇబ్బందిగా మారిందని అధికారులు తెలిపారు. విపత్తుకు సంబంధించి టెక్సాస్ గవర్నర్ గ్రెగ్ అబాట్ కీలక ప్రకటన విడుదల చేశారు. వరదల్లో 41 మంది గల్లంతయ్యారని, ఈ సంఖ్య మరింత పెరగొచ్చని చెప్పారు. మంగళవారం వరకు భారీ వర్షాలు కురిసే సూచనలు ఉన్నాయని, వాటి వల్ల మరోసారి వరద తీవ్రత పెరగొచ్చని అధికారులు స్పష్టం చేశారు. ప్రమాదకర వరదల గురించి కేర్ కౌంటీలోని ప్రజలకు అత్యవసర మెసేజ్ లు పంపించారు. కాగా, ఇప్పటివరకు టెక్సాస్ వరదల్లో చిక్కుకున్న 850 మందిని రక్షించినట్టు అధికారులు

# గంగారాం హనుమాన్ దేవాలయంలో హుండీలు ఎత్తుకెళ్లిన దొంగలు



గంగారాం హనుమాన్ దేవాలయం

కబురు, శేరిలింగంపల్లి : చందానగర్ లోని ప్రసిద్ధ హనుమాన్ దేవాలయంలో హుండీలు చోరీకి గురయ్యాయి. అర్ధరాత్రి ఆలయం గేటు తాళాలను పగలగొట్టిన దుండగులు దేవాలయం లోని హనుమాన్, శ్రీరాముల వారి ఆలయాల వద్ద ఉన్న హుండీలను ఎత్తుకెళ్లారు. చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు పోలీసులు తెలిపిన ప్రకారం.. గంగారంలోని హనుమాన్ దేవాలయం ఆవరణలో ఆంజనేయస్వామి శ్రీరాములవారి దేవాలయాలు పక్కపక్కనే ఉన్నాయి. ఆదివారం రాత్రి అర్చకుడు శ్రీధర్ పూజలు చేసి ఆలయాలకు తాళాలు వేసి ఇంటికి వెళ్లాడు. సోమవారం తెల్లవారుజామున 4 గంటలకు ఆలయ వాచ్‌మెన్ రవి ఆలయం గేటు తాళాలు పగులగొట్టి ఉండడంతో లోపలికి వెళ్లి చూశాడు. దేవాలయం లోపల ఆంజనేయ స్వామి, శ్రీ రాములవారి గర్భగుడి వద్ద ఉన్న హుండీలను గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించినట్లు గుర్తించి వెంటనే పూజారి శ్రీధర్‌కు సమాచారం అందించాడు. ఆలయం వద్దకు చేరుకున్న అర్చకుడు శ్రీధర్ దొంగతనంపై చందానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. చందానగర్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని, క్లూస్ టీమ్‌తో ఆధారాలను సేకరించారు. ఆలయం పరిసరాల్లోని సీసీటీవీ కెమెరా ఫుటేజీలను పరిశీలిస్తున్నారు. ఈ మేరకు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

# మద్యం తాగేందుకు వాటర్ ట్యాంక్ ఎక్కిన యువకుడు



సంఘటన స్థలంలో నరేష్ మృతదేహం

## మద్యం మత్తులో జారి పడి మృతి

ఈకబురు, శేరిలింగంపల్లి : ప్రైవేటు హాస్టల్ భవనం మీద ఉన్న వాటర్ ట్యాంక్ ఎక్కి మద్యం తాగుతున్న యువకులను చూసి తాను మద్యం తాగినందుకు ట్యాంక్ ఎక్కిన ఓ యువకుడు ప్రాణాలు కోల్పోయాడు. మద్యం తాగిన అనంతరం మత్తులో వాటర్ ట్యాంకు దిగుతూ ప్రమాదవశాత్తు జారిపడి మృతి చెందాడు. గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్న ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు పోలీసులు తెలిపిన ప్రకారం...

గుంటూరు జిల్లా నర్సరావుపేటకు చెందిన సీహెచ్. నరేష్(33) నగరానికి వచ్చి రాపిడో బైక్ నడుపుతూ గౌలిదొడ్డి కేశవనగర్ లోని వినాయక మెన్స్ హాస్టల్లో నివాసం ఉంటున్నాడు. ఆదివారం రాత్రి తన పక్క రూమ్ లో ఉండే సాయి, సుబ్బారావులు హాస్టల్ భవనం 5వ అంతస్తుపై ఉన్న వాటర్ ట్యాంకు మీద కూర్చుని మద్యం సేవిస్తున్నారు. వారిని చూసిన నరేష్ సైతం మద్యం తీసుకొని వెళ్లి అక్కడే కూర్చుని వారితో మాట్లాడుకుంటూ మద్యం సూచించాడు. అర్థరాత్రి 1.30 గంటల సమయంలో సాయి, సుబ్బారావు వారి గదిలోకి వెళ్లారు. సీసాలో మరికొంత మద్యం ఉందని తాను తరువాత వస్తానని చెప్పిన నరేష్ అక్కడే కూర్చున్నాడు. తరువాత రోజు ఉదయం మరో గదిలో ఉండే వెంకట నిథిన్ అనే యువకుడు ఆరేసిన బట్టలు తీసుకునేందుకు రాగా స్లాబ్ పైన నరేష్ పడి ఉండటాన్ని గమనించాడు. పిలిచినా పలుకకపోవడంతో హాస్టల్ నిర్వాహకులకు సమాచారం అందించారు.. అప్పటికే మృతి చెందాడని నిర్ధారించుకున్న వారు గచ్చిబౌలి పోలీసులకు సమాచారం అందించారు. మద్యం మత్తులో వాటర్ ట్యాంక్ నుంచి దిగితూ కాలు జారి స్లాబ్ మీద పడటంతో తలకు వెనక భాగంలో గాయమై మృతి చెంది ఉంటాడని పోలీసులు తెలిపారు. పోస్టుమార్టం నివేధిక వచ్చిన తరువాతే మృతిక గల కారణాలు తెలిసే అవకాశం ఉందన్నారు. మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించిన గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాపు చేపట్టారు.

# ఈ నెల 14 నుండి కరెంటోళ్ల నిరవధిక సమ్మె



సమ్మెపై స్పందించాలని డిప్యూటీ సీఎంకు వినతులు

**ఈ కబురు: విద్యుత్‌శాఖ లో మరో సారి సమ్మె హారన్‌మోగనుంది. ఈ నెల 14 ఉదయం 6.00 గంటల నుండి కరెంటోళ్ల నిరవధిక సమ్మెకు పూనుకోనున్నారు. ఆర్టిజన్స్‌ను కన్వర్షన్‌చేయాలని, ఒకే సంస్థ, ఒకే సర్వీస్‌రూల్స్‌అమలు డిమాండ్‌తో తెలంగాణ విద్యుత్‌ఆర్టిజన్స్‌కన్వర్షన్ జేఏసీ ఈ మేరకు విద్యుత్‌శాఖ నిరవధిక సమ్మెకు పిలుపు నిచ్చింది.ఒక వైపు కేంద్ర ప్రభుత్వం విద్యుత్‌సంస్థల ప్రైవేటీకరణ దిశగా పలు రాష్ట్రాలలో ముందుకు వెళుతోందని, దీనికి కొనసాగింపుగా అన్నట్లు తెలంగాణ రాష్ట్రంలోనూ ఆర్టిజన్‌ఉద్యోగుల సమస్యలకు ఏ మాత్రం స్పందించకుండా అధికారులను అప్రమత్తం చేస్తు ఉన్నతాధికారుల ఫోన్‌నెంబర్లను వినియోగదారుల చెంతకు చేరుస్తున్నారని యూనియన్‌సంస్థలు మండిపడుతున్నాయి. ఈ విషయంలో ప్రభుత్వం స్పందించి ఆర్టిజన్‌ఉద్యోగుల కన్వర్షన్ విషయంలో సహకారం అందించాలని డిప్యూటీ సీఎం, విద్యుత్‌శాఖ మంత్రి భట్టి విక్రమార్కను కోరుతున్నారు.**

# మీ దగ్గర రూ.23 లక్షలు ఉంటే చాలు..

## గోల్డెన్ వీసాతో దుబాయ్‌లో హ్యాపీగా సెటిల్ అవ్వొచ్చు




ఈ కబురు:భారత్ నుంచి చాలా మంది ప్రముఖులు, వ్యాపారవేత్తలు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ వెళుతుంటారు. అక్కడే చాలా మంది స్థిరపడటానికి వీసాలు పొందుతుంటారు. అయితే గతంలో యూఏఈ నుంచి గోల్డెన్ వీసా పొందాలంటే వ్యాపారం చేస్తున్నట్లు ట్రేడ్ లైసెన్స్ లేదా ఏదైనా ప్రాపర్టీ కొనుగోలు చేయాల్సి వచ్చేది. కానీ ఇప్పుడు భారతీయుల కోసం ఈ నిబంధనల్లో కీలక మార్పులను యూఏఈ ప్రకటించింది. తాజాగా యూఏఈ తన రెసిడెన్సీ ప్రోగ్రామ్ నిబంధనలను మార్పు చేసింది. దీని కారణంగా అనేక వృత్తుల్లో పనిచేస్తున్న వ్యక్తులు కూడా ఇకపై గోల్డెన్ వీసా పొందటానికి అర్హులుగా మారతారు. గతంలో ఏదైనా రియల్టీ ప్రాపర్టీ లేదా వ్యాపార పెట్టుబడి ఉన్న వ్యక్తులకు గోల్డెన్ వీసాలను అందించగా.. ప్రస్తుతం భారత ప్రజలకు సానుకూలంగా కీలక మార్పులు వచ్చాయి. గతంలో యూఏఈ గోల్డెన్ వీసాలను వ్యాపారవేత్తలు, ఇన్వెస్టర్లు, విద్యార్థులకు మాత్రమే పరిమితం కాగా.. ప్రస్తుతం మార్పు చేసిన నిబంధనల ప్రకారం.. శాస్త్రవేత్తలు, సీనియర్ ఎగ్జిక్యూటివ్స్, స్కూల్ టీచర్లు, ప్రిన్సిపల్స్, యూనివర్సిటీ ఫ్యాకల్టీ, ఆరోగ్య రంగంలోని నర్సులకు, కంటెంట్ క్రియేటర్లకు, యూట్యూబర్లు, పాడ్ క్యాస్టర్లు, సర్టిఫైడ్ ఈ స్పోర్ట్స్ ప్లేయర్లు, లగ్జరీ యాచెంట్ ఓనర్లకు కూడా గోల్డెన్ వీసాలను అందించాలని నిర్ణయించింది. గతంలో కనీసం రూ.5 కోట్లు పెట్టుబడితో ప్రాపర్టీ లేదీ వ్యాపార పెట్టుబడితో మాత్రమే 10 ఏళ్ల కాలానికి గోల్డెన్ వీసాలను యూఏఈ అందించేది. కానీ ఇప్పుడు ఆ పాలసీని పూర్తిగా తొలగించింది. దీంతో ఇకపై భారతీయులు యూఏఈ అందించే జీవితకాల రెసిడెన్సీ గోల్డెన్ వీసాలను కేవలం లక్ష దిరామ్స్ అంటే భారత కరెన్సీ ప్రకారం రూ.23లక్షల 30 వేలు చెల్లిస్తే పొందటానికి వీలు కల్పించబడింది. రానున్న మూడు నెలల కాలంలో దాదాపు 5 వేల మంది ఈ తరహా వీసాల కోసం దరఖాస్తు చేయవచ్చని అక్కడి అధికారులు భావిస్తున్నారు. అయితే దీనిలో భాగంగా దరఖాస్తుదారుని వివరాలను అక్కడి అధికారులు వెరిఫికేషన్ చేసిన తర్వాత మాత్రమే గోల్డెన్ వీసాకు ఆమోదం తెలుపుతారు.

# మోదీ ప్రభుత్వ వాదనలో నిజాయతీ లేదు



దిల్లీ: ఆదాయ సమానత్వం కలిగిన దేశాల్లో భారత్ ప్రపంచంలోనే నాలుగో స్థానంలో ఉందని మోదీ ప్రభుత్వం చేస్తున్న వాదన పూర్తిగా మోసపూరితమైనది, నిజాయతీ లేనిదని కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ విమర్శించారు. దేశంలో 201112, 202223 మధ్య కాలంలో అసమానతలు గణనీయంగా తగ్గాయని, నాలుగో ఆదాయ సమానత్వ దేశంగా భారత్ ఎదిగిందని ప్రపంచ బ్యాంకు తాజా గణాంకాలు విడుదల చేసింది. దీని ఆధారంగా మోదీ ప్రభుత్వ జారీచేసిన అధికారిక ప్రకటనపై జైరాం సోమవారం ఈ మేరకు స్పందించారు. ఈ ప్రకటనకు మూలాలు కనుగొని దాన్ని ఉపసంహరించుకునేలా చర్యలు తీసుకోవాలని ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో(పీఐబీ)ని డిమాండ్‌చేశారు. ''మీరు వరుస క్రమాన్ని అర్థం చేసుకోవాలి. భారత్‌లో పేదరికం, అసమానత్వం గురించి హెచ్చరికలు జారీచేస్తూ ఈ ఏప్రిల్‌లో ప్రపంచ బ్యాంకు కొన్ని గణాంకాలను విడుదల చేసింది. మూడు నెలల్లో అంటే ఈ నెల 5న ఆదాయ సమానత్వ దేశాల్లో భారత్ మెరుగైన స్థానంలో ఉందని మోదీ అనుకూలవర్గాలు పీఐబీలో అసత్య ప్రకటనను విడుదల చేశాయి. మోదీ ప్రభుత్వం ఈ గణాంకాల పట్ల నిర్లక్ష్యం వహించమే కాదు కావాలనే మోసం చేస్తోంది. 2019 లెక్కల ప్రకారం ఆదాయ సమానత్వంలో 216 దేశాల్లో భారత్ 176వ స్థానంలో ఉంది. వాస్తవానికి మన దేశం ఆర్థిక సమానత్వంలో 4వ స్థానంలో కాదు, అసమానత్వంలో 40వ స్థానంలో ఉంది. మోదీ పాలనలో గత కొన్నేళ్లుగా అసమానతలు పెరిగి మరింత తీవ్రమయ్యాయి'' అని జైరాం వ్యాఖ్యానించారు. మోదీ ప్రభుత్వం కేవలం పెద్ద వ్యాపారాలపై దృష్టి సారించిందని, ఫలితంగా ఆర్థిక అభివృద్ధి మందగించిందని జైరాం రమేశ్ విమర్శించారు. 'ప్రభుత్వం చిన్న, మధ్య తరహా పరిశ్రమల్లో పెద్ద మొత్తంలో పెట్టుబడులు పెట్టేలా ప్రోత్సహించడానికి బదులుగా ప్రభుత్వ అనుకూల వ్యక్తులను మాత్రమే ప్రోత్సహిస్తూ అశ్రిత పెట్టుబడి విధానాన్ని ఆచరిస్తోంది' అని పేర్కొన్నారు.

# మియాపూర్ సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో చోరీకి యత్నం




మియాపూర్ సెంట్రల్ బ్యాంక్

## స్ట్రాంగ్ రూం డోర్ ఓపెన్ కాకపోవడంతో పరార్..

ఈకబురు, శేరిలింగంపల్లి : మియాపూర్ సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో దుండగుడు చోరీకి విఫల యత్నం చేశాడు. బ్యాంకు గ్రిల్స్, షెటర్లు బద్దలుకొట్టి లోపలికి వెళ్లిన దుండగుడు స్ట్రాంగ్ రూం తెరిచే ప్రయత్నం చేశాడు. స్ట్రాంగ్ రూమ్ ఓపెన్ కాకపోగా.. సెంట్రల్ మానిటరింగ్ అలర్ట్ మోగడంతో అక్కడి నుండి పరారయ్యాడు. ఈ సంఘటన మియాపూర్ పోలీస్ స్టేషన్ లిమిట్స్‌లో చోటుచేసుకుంది. పోలీసులు, బ్రాంచ్ హెడ్ తెలిపిన వివరాల ప్రకారం.. హఫీజ్‌పేట్ ఇండస్ట్రియల్ ఏరియాలో సెంట్రల్ బ్యాంక్ ఇండియా మియాపూర్ బ్రాంచ్ ఉంది. సోమవారం తెల్లవారుజామున 4 గంటల సమయంలో ఓ వ్యక్తి బ్యాంక్ వద్దకు చేరుకొని గ్రౌండ్ ఫ్లోర్‌లోని గ్రిల్, గేటు తాళాలు పగులగొట్టి లోపలికి ప్రవేశించాడు. మొదటి అంతస్థుకు చేరుకొని అక్కడ ఉన్న గ్రిల్‌గేట్ తాళం పగులగొట్టి లోపలికి వెళ్లాడు. అక్కడ ఉన్న స్ట్రాంగ్ రూం డోర్ ఓపెన్ చేసేందుకు ప్రయత్నించగా, స్ట్రాంగ్ రూమ్ తెరుచుకోలేదు. అదే సమయంలో స్ట్రాంగ్ రూమ్ తెరిచే ప్రయత్నం చేయడంతో బ్యాంక్ సెంట్రల్ మానిటరింగ్ స్టేషన్ అలర్ట్ అయ్యింది. దీంతో ఆ దుండగుడు అక్కడి నుండి పరారయ్యాడు. బ్యాంక్ మానిటరింగ్ స్టేషన్ నుండి సమాచారం అందుకున్న బ్రాంచ్ హెడ్ విష్ణుప్రియ దగ్గరలోని బ్యాంక్ ఉద్యోగి స్వర్ణకుమారికి సమాచారం అందించింది. దీంతో అమె మరో వ్యక్తితో కలిసి బ్రాంచ్ వద్దకు వెళ్లి చూడగా అప్పటికే బ్యాంక్ మొదటి అంతస్థు, రెండవ అంతస్థులో ఉన్న గ్రిల్ గేట్ తాళాలు పగులగొట్టి ఉండడం చూసి వెంటనే బ్రాంచ్ హెడ్‌కు సమాచారం అందించారు. దీంతో బ్రాంచ్ హెడ్ విష్ణుప్రియ వెంటనే మియాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

# హామీలు అమలు చేయకపోతే.. బరాబర్ నిలదీస్తాం



ఈ కబురు: ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బరాబర్ నిలదీస్తామని మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు పేర్కొన్నారు. ఎకరాకు రూ.15 వేలు రైతుభరోసా ఇస్తామన్న సీఎం అన్నదాతలను నిలువునా మోసం చేశారన్నారు. మెదక్ నియోజకవర్గ భారత రాష్ట్ర సమితి ఇన్‌ఛార్జి పద్మా దేవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ కౌన్సిలర్లు సోమవారం తెలంగాణ భవన్‌లో భారత రాష్ట్ర సమితి లో చేరారు. వారికి కేటీఆర్, హరీశ్‌రావు గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. ''రూ.2 లక్షల వరకు రుణాలను మాఫీ చేస్తానని ఎన్నికల ప్రచారంలో చెప్పి.. అధికారంలోకి రాగానే రేవంత్‌రెడ్డి ప్లేటు ఫిరాయించారు. రూ.50 వేల కోట్ల రుణమాఫీని రూ.12 వేల కోట్లకు పరిమితం చేశారు. ఇచ్చిన హామీలను అమలుచేస్తే.. ముఖ్యమంత్రిని కచ్చితంగా ప్రజలే పొగుడుతారు. లేకపోతే నిలదీస్తారు. తెలంగాణ రక్తంలోనే తిరుగుబాటు స్వభావం ఉంది. అధికారంలోకి వచ్చిన అతి తక్కువ కాలంలో ప్రజా వ్యతిరేకత మూటగట్టుకున్న ముఖ్యమంత్రిని ఇప్పటివరకూ చూడలేదు. రేవంత్‌రెడ్డి నోరు విప్పితే అసభ్య పదాలే. తెలంగాణ తెచ్చిన కేసీఆర్ గురించి ఇష్టం వచ్చినట్టు మాట్లాడడం న్యాయమా? కేసీఆర్ లేకపోతే.. గులాబీ జెండా ఎగరకపోతే.. తెలంగాణ వచ్చేదా? మేము అధికారంలో ఉన్న పదేళ్లు రేవంత్‌రెడ్డిలా.. ప్రతిపక్షాల మీద కేసులు పెట్టలేదు. ప్రతిపక్ష పార్టీ కార్యకర్తలను పోలీసులతో కొట్టించలేదు. భావప్రకటన స్వేచ్ఛ లేకుండా.. ముఖ్యమంత్రిని పొగడడమే పనిగా పెట్టుకోవాలా? ఇదేనా ఇందిరమ్మ రాజ్యం? భారత రాష్ట్ర సమితి కార్యకర్తలకు నేనూ, హరీశ్‌రావు అండగా ఉంటాం. కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టే వరకూ మనందరం కష్టపడదాం'' అని కేటీఆర్ పిలుపునిచ్చారు.

### కాంగ్రెస్ పాలన గురించి ప్రజలకు అర్థమైంది: హరీశ్

హరీశ్‌రావు మాట్లాడుతూ.. ''కేసీఆర్ హయాంలో మెదక్ జిల్లాను అద్భుతంగా అభివృద్ధి చేసుకున్నాం. కాంగ్రెస్ పాలన గురించి ప్రజలకు ఇప్పటికే అర్థమైంది. అన్ని వర్గాల ప్రజలూ రేవంత్ పాలనలో ఇబ్బందులు పడుతున్నారు. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నీ అబద్ధాలే మాట్లాడుతున్నారు. శ్రీశైలంలో వరద వచ్చి 36 రోజులు అయ్యింది అబద్ధమా? మరోవైపు లక్ష క్యూసెక్కులు గోదావరిలో పోతున్నది నిజం కాదా? నీళ్లు ఆంధ్రాకు.. నిధులు దిల్లీకి అన్నట్లుంది రేవంత్ పాలన'' అని ఎద్దేవా చేశారు.

# ఎఫ్అండ్‌వో హస్తలాఘవంపై మోదీ



ఈ కబురు: దిల్లీ: సామాన్య మదుపరులను ముంచేలా స్టాక్ మార్కెట్లోని ఫ్యూచర్స్ అండ్ ఆప్షన్స్‌లో (ఎఫ్అండ్‌వో) పెద్ద పెట్టుబడిదారులు హస్తలాఘవానికి పాల్పడటంపై ప్రధాని మోదీ మౌనం దాలుస్తున్నారని, దీనివల్ల సంపన్నులు మరింత సంపన్నులుగా మారుతున్నారని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ధ్వజమెత్తారు. ఎఫ్అండ్‌వోలో పలు లొసుగులు ఉన్నాయని తాను గతంలోనే హెచ్చరించానని తెలిపారు. 'ఎఫ్అండ్‌వో మార్కెట్ పెద్ద పెట్టుబడిదారులకు ఆటస్థలంగా మారిందని 2024లోనే నేను చెప్పా. దీనివల్ల సామాన్య మదుపరుల జేబులు ఖాళీ అవుతున్నాయని హెచ్చరించా. దానిని నిజం చేస్తూ జేన్ స్ట్రీట్ గ్రూపు వేల కోట్ల రూపాయల హస్తలాఘవానికి పాల్పడిందని ఇప్పుడు సెబీ చెబుతోంది. మరి ఇంతకాలం పాటు సెబీ దీనిపై మౌనంగా ఎందుకు ఉంది' అని సోమవారం ఎక్స్‌లో రాహుల్ గాంధీ ప్రశ్నించారు. కుంభకోణం బయటపడ్డాకా మోదీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, ఇలాంటి మరిన్ని రిగ్గింగ్‌లు మార్కెట్లో జరిగితే పరిస్థితేంటని నిలదీశారు. 'ఎవరి ప్రయోజనాల కోసం మోదీ ప్రభుత్వం కళ్లు మూసుకుని కూర్చుంది. ఇంకా ఎన్ని పెద్ద తిమింగలాలు.. సామాన్య మదుపరులను ముంచనున్నాయి.. ఇలాంటి ప్రతి కేసులోనూ మోదీ ప్రభుత్వం.. సంపన్నులను మరింత సంపన్నులను చేస్తోంది' అని రాహుల్ ఆరోపించారు. నియంత్రణ లేని ఎఫ్అండ్‌వో ట్రేడింగ్.. ఐదేళ్లలో 45 రెట్లు పెరిగిందని, 90శాతం మంది చిన్న మదుపరులు 1.8 లక్షల కోట్లు నష్టపోయారని తాను గతంలో పెట్టిన పోస్టును రాహుల్ దీనికి జత చేశారు. ఎఫ్అండ్‌వోలో ఉన్న పెద్ద పెట్టుబడిదారుల పేర్లు వెల్లడించాలని సెబీని డిమాండు చేశారు.

ఈ-కబురు

08- 07 -2025
మంగళవారం
e kaburu.com

# ఫ్లాట్‌గా ముగిసిన మార్కెట్ సూచీలు



**ముంబయి:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు ఫ్లాట్‌గా ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి బలహీన సంకేతాలతో మన మార్కెట్లు కూడా ఓ మోస్తరు శ్రేణిలో కదలాడాయి. రిలయన్స్, ఎఫ్ఎంసీజీ షేర్లు రాణించగా.. మీడియా, డిఫెన్స్ షేర్లు అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. సెన్సెక్స్ ఉదయం 83,398.08 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 83,432.89) స్వల్ప నష్టాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 83,262.23 83,516.82 పాయింట్ల మధ్య కదలాడింది. చివరికి 9 పాయింట్ల లాభంతో 83,442.50 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 25,461 పాయింట్ల వద్ద ఫ్లాట్‌గా ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 85.88గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో హిందుస్థాన్ యూనిలీవర్, కోటక్ మహీంద్రా బ్యాంక్, ట్రెంట్, రిలయన్స్, ఐటీసీ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. బీఈఎల్, టెక్ మహీంద్రా, అల్ట్రాటెక్ సిమెంట్, మారుతీ సుజుకీ, ఎటర్నల్ షేర్లు నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 68.72 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 3,318 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

# రూ.17 కోట్ల ఐపీఓకు 646 రెట్ల సబ్‌స్క్రిప్షన్!

క్రయోజనిక్ ఓజీఎస్ లిమిటెడ్ తొలి పబ్లిక్ ఇష్యూకు ఇన్వెస్టర్ల నుంచి ఊహించని స్పందన లభించింది. రూ.17.77 కోట్ల విలువైన ఈ ఎస్ఎంఈ ఐపీఓకు ష్యూకు 646.47 రెట్ల స్పందన వచ్చింది. ముఖ్యంగా రిటైల్, నాన్ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్ల నుంచి వచ్చిన అనూహ్య డిమాండ్‌తో రికార్డు స్థాయిలో బిడ్లు దాఖలయ్యాయి. 55 శాతం ప్రీమియంతో మార్కెట్‌లో లిస్ట్ అవ్వొచ్చని గ్రే మార్కెట్ ప్రీమియం సూచిస్తోంది.

క్రయోజనిక్ ఓజీఎస్ ఐపీఓలో రిటైల్ ఇన్వెస్టర్లకు కేటాయించిన కోటాలో 773.80 రెట్ల స్పందన లభించింది. నాన్ ఇన్‌స్టిట్యూషనల్ కోటా 674.34 రెట్లు సబ్‌స్క్రిప్షన్ అందుకుంది. క్యూఐబీ కోటా 209.59 రెట్లు బిడ్డింగ్‌లు వచ్చాయి. ఐపీఓలో ఇష్యూ ధర రూ.47 కాగా.. లిస్టింగ్‌లో దాదాపు రూ.70పైనే లిస్ట్ కావొచ్చన్నది అంచనా. బీఎస్ఈ ఎస్ఎంఈ ప్లాట్‌ఫామ్‌పై జులై 10న లిస్ట్ అవుతుంది. ఐపీఓకు ముందు యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి రూ.5.05 కోట్లు సేకరించింది.

వడోదరకు చెందిన నీలేశ్ నట్వర్లాల్ పటేల్, కిరణ్‌బెన్ నీలేశ్‌భాయ్ పటేల్, ధైర్య పటేల్ ఈ సంస్థకు ప్రమోటర్లుగా వ్యవహరిస్తున్నారు. ఆయిల్, గ్యాస్ పరిశ్రమలకు పరికరాలను తయారు చేసే ఈ కంపెనీకి గుజరాత్‌లో 8,300 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ప్లాంట్ ఉంది. గతేడాది మార్చి నాటికి ఈ సంస్థలో 23 మంది శాశ్వత ఉద్యోగులు పనిచేస్తున్నారు. రుణాలేవీ లేవని కంపెనీ పేర్కొంది. 202425 ఆర్థిక సంవత్సరంలో రూ.33 కోట్లు ఆదాయాన్ని ఆర్జించిన ఈ కంపెనీ.. రూ.6.12 కోట్ల లాభాన్ని నమోదుచేసింది.






# బ్రిక్స్ అనుకూల దేశాలపై 10 శాతం అదనపు టారిఫ్: ట్రంప్ వార్నింగ్

**వాషింగ్టన్:** వాణిజ్య సుంకాల విషయంలో కఠిన వైఖరి అవలంబిస్తోన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా మరో కీలక ప్రకటన చేశారు. బ్రిక్స్ అనుకూల దేశాలపై అదనపు టారిఫ్‌లు విధిస్తామని హెచ్చరించారు. ఈమేరకు తన ట్రూత్ సోషల్‌లో పోస్ట్ పెట్టారు. "బ్రిక్స్ అమెరికా వ్యతిరేక విధానాలకు మద్దతిచ్చే ఏ దేశానికైనా అదనంగా 10శాతం టారిఫ్‌లు విధిస్తాం. ఇందులో ఎలాంటి మినహాయింపులు ఉండవు" అని ట్రంప్ స్పష్టంచేశారు.

బ్రెజిల్ వేదికగా బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు జరుగుతున్నవేళ ట్రంప్ ప్రకటన చర్చనీయాంశంగా మారింది. రియో డి జనీరో నగరంలో ఈ సదస్సు ప్రారంభమైంది. ఇందులో భారత ప్రధాని మోదీ సహా పలువురు దేశాధినేతలు, ప్రతినిధులు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు అమెరికా విధానాలను ఉద్దేశిస్తూ సుంకాల అంశాన్ని వారు ప్రస్తావించినట్లు వార్తలు వచ్చాయి. ఈనేపథ్యంలోనే ట్రంప్ స్పందించినట్లు తెలుస్తోంది. మరోవైపు, ప్రపంచదేశాలతో ట్రేడ్ డీల్స్ అంశంపైనా ట్రంప్ పోస్ట్ చేశారు. వాణిజ్య చర్చలకు సంబంధించి సోమవారం నుంచి (అమెరికా కాలమానం ప్రకారం) పలు దేశాలకు లేఖలు పంపించనున్నట్లు తెలిపారు. కొత్త టారిఫ్‌లు, అమలు తేదీని అందులో స్పష్టంగా పేర్కొన్నట్లు వెల్లడించారు.

జులై 9 కాదు.. ఆగస్టు 1 నుంచి కొత్త టారిఫ్‌లు మరోవైపు, ఈ నూతన వాణిజ్య సుంకాల తాత్కాలిక నిలిపివేతను అగ్రరాజ్యం మరికొన్ని రోజులు పొడిగించింది. తొలుత జులై 9 డెడ్‌లైన్ ఉండగా.. తాజాగా ఆగస్టు 1 నుంచి నూతన టారిఫ్‌లను అమలుచేయనుంది. ఈమేరకు అమెరికా వాణిజ్య మంత్రి హోవార్డ్ లుట్నిక్ ధ్రువీకరించారు. దీంతో అగ్రరాజ్యంతో వాణిజ్య చర్చల కోసం ఇతర దేశాలకు మరింత సమయం లభించినట్లయ్యింది. "ప్రస్తుతం అధ్యక్షుడు ట్రంప్ వాణిజ్య ఒప్పందాలను నిర్ణయించే పనిలో నిమగ్నమై ఉన్నారు. అందువల్ల కొత్త టారిఫ్‌లు ఆగస్టు 1 నుంచి అమల్లోకి రానున్నాయి" అని ఓ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో లుట్నిక్ వెల్లడించారు.



# 108 ఎంపీ కెమెరాతో హానర్ కొత్త ఫోన్.. ధర, ఫీచర్లు ఇవే

చైనాకు చెందిన మొబైల్ తయారీ సంస్థ హానర్ కొత్త స్మార్ట్‌ఫోన్‌ను దేశీయ మార్కెట్‌లోకి తీసుకొచ్చింది. హానర్ ఎక్స్9సీ 5జీ పేరిట దీన్ని లాంచ్ చేసింది. 108 ఎంపీ కెమెరా, 6,600 ఎంఏహెచ్ బ్యాటరీని కంపెనీ హైలైట్ చేస్తోంది. గ్లోబల్‌గా గతేడాది నవంబర్‌లోనే విడుదల చేయడం గమనార్హం. అమెజాన్ ప్రారంభించబోయే ప్రైమ్ డే సేల్ లక్ష్యంగా ఈ ఫోన్‌ను తీసుకొచ్చినట్లు తెలుస్తోంది. మరి దీని ఫీచర్లేంటో చూసేద్దామా?

హానర్ తీసుకొచ్చిన ఎక్స్9సీ 6.8 అంగుళాల 1.5K కర్వ్‌డ్ అమోలెడ్ డిస్‌ప్లేతో తీసుకొచ్చారు. 120Hz రిఫ్రెష్‌రేట్‌కు సపోర్ట్ చేస్తుంది. దీనిలో స్నాప్‌డ్రాగన్ 6 జన్ 1 ప్రాసెసర్‌ను అమర్చారు. ఆండ్రాయిడ్ 15 ఆధారిత మ్యాజిక్ ఎస్ 9.0తో పనిచేస్తుంది. ఫోన్ వెనక భాగంలో డ్యుయల్ రేర్‌కెమెరా యునిట్ ఇచ్చారు. 108 ఎంపీ మెయిన్ కెమెరా ఉంది. అలాగే 16 ఎంపీ సెల్ఫీ కెమెరా ఇచ్చారు. ఇది 6,600ఎంఏహెచ్ బ్యాటరీ, 66W వైర్డ్ ఫాస్ట్ చార్జింగ్ సపోర్ట్ చేస్తుంది. ఐపీ65ఎం రేటింగ్‌తో వస్తుంది.

ఏఐ మోషన్ సెన్సింగ్, ఏఐ ఎరేజ్, ఏఐ డీప్‌ఫేక్ డిటెక్షన్, ఏఐ మ్యాజిక్ పోర్టల్ 2.0తో పాటు ఏఐ మ్యాజిక్ క్యాప్సుల్ వంటి ఏఐ ఫీచర్లతో ఈ ఫోన్‌ను హానర్ తీసుకొచ్చింది. ఇక ధర విషయానికొస్తే.. ఇది సింగిల్ వేరియంట్‌లో మాత్రమే లభిస్తుంది. 8జీబీ+ 256జీబీ వేరియంట్ ధర రూ.21,999గా కంపెనీ నిర్ణయించింది. జేడ్ సియాన్, టైటానియం బ్లాక్ రంగుల్లో లభిస్తుంది. ఎస్‌బీఐ, ఐసీఐసీఐ కస్టమర్లకు రూ.750 వరకు రాయితీ లభిస్తుంది. జులై 12 నుంచి అమెజాన్‌లో సేల్‌కు రాబోతోంది. ప్రైమ్ డే సేల్స్ ఆ రోజు నుంచే ప్రారంభమవుతున్నాయి.





# మరో పొరపాటుకు నో ఛాన్స్.. జేన్‌స్ట్రీట్ ఉదంతంపై స్పందించిన సెబీ చీఫ్

దేశీయ స్టాక్ మార్కెట్‌లో అక్రమ పద్ధతుల ద్వారా వేల కోట్లు ఆర్జించిన అమెరికా హెడ్జ్ ఫండ్ జేన్ స్ట్రీట్ వ్యవహారంపై సెబీ ఛైర్మన్ తుహిన్‌కాంత పాండే స్పందించారు. అలాంటి ఉదంతాలు 'మరోసారి జరగబోవు' అని పేర్కొన్నారు. నిఘా వ్యవస్థల బలోపేతంపై దృష్టి సారించినట్లు తెలిపారు. ముంబయిలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంలో జేన్‌స్ట్రీట్ గురించి ప్రశ్న ఎదురైంది. దీనికి బదులిస్తూ.. ఈ తరహా మోసాలు జరగనివ్వబోమని పేర్కొన్నారు. ఇందులో నిఘా వ్యవస్థ లోపం కూడా ఉందని పేర్కొన్నారు. మన స్టాక్‌మార్కెట్లో చట్టవ్యతిరేక విధానాలకు పాల్పడిన అమెరికాకు చెందిన జేన్ స్ట్రీట్ గ్రూపు అనే సంస్థపై మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీ శుక్రవారం నిషేధం విధించిన సంగతి తెలిసిందే. ఈ సంస్థ దాదాపు రూ.44,358 కోట్లు అక్రమంగా ఆర్జించినట్లు సెబీ నిర్ధారించింది. అదే సమయంలో స్టాక్ ఫ్యూచర్స్‌లో రూ.7,208 కోట్లు, ఇండెక్స్ ఫ్యూచర్స్‌లో రూ.191 కోట్లు, నగదు విభాగంలో రూ.288 కోట్లు పోగొట్టుకుంది. ఈ నష్టాలను మినహాయిస్తే, నికరంగా రూ.36,671 కోట్లు అక్రమంగా ఆర్జించినట్లు గుర్తించారు. అందులో రూ.4,843 కోట్ల సొమ్మును జరిమానాగా చెల్లించాలని సెబీ ఆదేశించింది. దేశీయ స్టాక్‌మార్కెట్ల చరిత్రలో సెబీ ఇంత పెద్దమొత్తాన్ని పెనాల్టీ రూపంలో రాబట్టాలని నిర్ణయించటం ఇదే ప్రథమం. ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.



# యువత కోసం కొత్త యులిప్ పథకం


యువతకు దీర్ఘకాలంలో సంపద సృష్టికి దోహదపడేలా ఐసీఐసీఐ ప్రూ స్మార్ట్ ఇన్సూరెన్స్ ప్లాన్ ప్లస్ పేరిట మార్కెట్ ఆధారిత యులిప్ ప్లాన్‌ను ప్రవేశపెట్టింది ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్. దీన్ని నెలవారీగా రూ. 1,000 ప్రీమియంకే కొనుగోలు చేయొచ్చని సంస్థ తెలిపింది.ఇటు లైఫ్ కవరేజీతో పాటు అటు దీర్ఘకాలిక ఆర్థిక లక్ష్యాల సాధనకు కూడా ఇది ఉపయోగపడుతుందని కంపెనీ చీఫ్ ప్రోడక్ట్, డిస్ట్రిబ్యూషన్ ఆఫీసర్ అమిత్ పల్టా తెలిపారు. వీలైనంత ముందుగా ఇన్వెస్ట్‌మెంట్ మొదలుపెట్టి దీర్ఘకాలం కొనసాగించేలా యువతకు యులిప్ ప్లాన్‌లు ఉపయుక్తంగా ఉంటాయన్నారు.

**బజాజ్ అలియాంజ్ లైఫ్ కొత్త ఫండ్**

జీవిత బీమా సంస్థ బజాజ్ అలియాంజ్ లైఫ్ తాజాగా నిఫ్టీ 500 మల్టీఫ్యాక్టర్ 50 ఇండెక్స్ ఫండ్ పేరిట న్యూ ఫండ్ ఆఫర్‌ను (ఎన్ఎఫ్‌వో) ప్రకటించింది. దీన్ని తమ యులిప్ పాలసీల కింద అందిస్తుంది. ఇది నిఫ్టీ 500 మల్టీఫ్యాక్టర్ MQVLV 50 ఇండెక్స్‌ను ట్రాక్ చేసే విధంగా ఉంటుంది. పాలసీదారులకు ఇటు లైఫ్ కవరేజీతో పాటు అటు మల్టీఫ్యాక్టర్ ఆధారిత ఈక్విటీ ఇండెక్స్‌లో ఇన్వెస్ట్ చేసే అవకాశాన్ని కూడా ఇస్తుంది. ఎన్ఎఫ్‌వో జూలై 14తో ముగుస్తుంది.



# 'అవసరమైతే మొత్తం తగలబెట్టేస్తా సార్' .. కొత్త రిలీజ్ డేట్ ఇదే



టాలీవుడ్ యంగ్ హీరో విజయ్ దేవరకొండ నటిస్తోన్న యాక్షన్ థ్రిల్లర్ 'కింగ్‌డమ్'. ఈ మూవీకి గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహించారు. ఇప్పటికే ఈ సినిమా టీజర్ రిలీజ్ చేయగా ఆడియన్స్ నుంచి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. అయితే ఈనెల 25న విడుదల కావాల్సిన ఈ చిత్రం ఊహించని విధంగా వాయిదా పడింది. దీంతో మేకర్స్ మరో తేదీని ప్రకటిస్తామని తెలిపారు. ఈ మూవీలో భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా కనిపించనుంది.

తాజాగా ఈ సినిమా కొత్త రిలీజ్ తేదీని రివీల్ చేశారు. జూలై 31న కింగ్ డమ్ విడుదల కానుందని నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్మెంట్స్ ప్రకటించింది. ఈ విషయాన్ని ట్విటర్ వేదికగా వెల్లడించింది. ఈ మేరకు ఈ సినిమా విడుదల తేదీ ప్రకటిస్తూ ప్రోమో రిలీజ్ చేశారు. కాగా.. ఈ సినిమాకు అనిరుధ్ రవిచందర్ సంగీతమందిస్తున్నారు. కాగా.. ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు.

# స్కూల్ నుంచి పారిపోయా.. బస్టాండ్‌లో ఉండగా నా చెవి మెలేసి..



చాలామందికి చిన్నతనంలో అమ్మ కంటే అమ్మమ్మ అంటేనే ఎక్కువ ఇష్టం. ఆమె చేసే గారాబం, చూపించే ప్రేమకు అసలు తనను వదిలి వెళ్లబుద్ధి కాదు. బాలీవుడ్ హీరోయిన్ కాజోల్ కు కూడా అమ్మమ్మ అంటే బోలెడంత ఇష్టం. తనకోసం చిన్నతనంలో చేసిన ఓ సాహసాన్ని తాజాగా ఓ ఇంటర్వ్యూలో గుర్తు చేసుకుంది.

**11 ఏళ్ల వయసులో సాహసం**

నేను బోర్డింగ్ స్కూల్‌లో చదివాను. ఓసారి మా అమ్మమ్మకు ఆరోగ్యం బాగోలేదని తెలిసింది. అప్పుడు నా వయసు 11 ఏళ్లు. అమ్మకు ఫోన్ చేస్తే.. నాకు ఎగ్జామ్స్ ఉన్నందున ఇంటికి రావొద్దని చెప్పింది. డిసెంబర్‌లో సెలవులు ఇస్తారు కదా.. అప్పుడు ఇంటికి రావొచ్చులే అంది. నాకేమో అమ్మమ్మ గురించి తెలిశాక అక్కడ ఉండబుద్ధి కాలేదు. అప్పటికే నా స్నేహితురాలు కూడా ఎందుకో బాధగా ఉంది. దీంతో మేమిద్దరం స్కూల్ నుంచి పారిపోవాలని నిర్ణయించుకున్నాం. ఎలాగైనా ముంబై వెళ్లిపోవాలనుకున్నాం.

**అమ్మ ఫోన్ చేసిందని అబద్ధం**

నేను చదువుకుంటున్న టౌన్ పంచంగిలో మా చుట్టాలున్నారు. అలా మా మామయ్యను కలుసుకుని.. 'అమ్మ నాకు ఇంటికి రమ్మని ఫోన్ చేసింది. నన్ను బస్టాండ్‌కు తీసుకెళ్లు' అని చెప్పాను. ఆయన నిజమని నమ్మి నన్ను బస్టాప్‌కు తీసుకెళ్లాడు. అంతా అనుకున్నట్లుగానే జరుగుతోంది.. ఇక ఇంటికి వెళ్లిపోవచ్చు అనుకునే సమయంలో ప్లాన్ రివర్స్ అయింది. బస్ కోసం ఎదురుచూస్తుండగా స్కూల్‌లో పనిచేసే నన్స్.. నన్ను, నా ఫ్రెండ్‌ను వెతుక్కుంటూ వచ్చారు. నా చెవులు మెలేస్తూ తిరిగి స్కూల్‌కు తీసుకెళ్లారు అని నవ్వుతూ చెప్పుకొచ్చింది.

**దూరాన్ని లెక్క చేయకుండా..**

కాజోల్ పంచంగి పట్టణంలో హాస్టల్ వసతి ఉన్న స్కూల్‌లో చదువుకుంది. అక్కడి నుంచి ముంబై వెళ్లాలంటే కనీసం ఐదు గంటల సమయమైనా పడుతుంది. కానీ అమ్మమ్మపై ఉన్న ప్రేమ.. ఆ దూరాన్ని లెక్క చేయనివ్వలేదు. ఎలాగైనా ఇంటికి వెళ్లాలనుకున్న ఆమె స్కూల్ మేనేజ్‌మెంట్‌కు దొరికిపోవడంతో ప్లాన్ బెడిసికొట్టింది. కాజోల్ ప్రధాన పాత్రలో నటించిన మా చిత్రం ప్రస్తుతం థియేటర్లలో రన్ అవుతోంది.



# దీర్ఘాయుష్మాన్ భవ.. రిలీజ్ డేట్ ఫిక్స్

కార్తీక్‌రాజు, నోయల్ ,మిస్తి చక్రవర్తి హీరో హీరోయిన్లుగా నటించిన చిత్రం "దీర్ఘాయుష్మాన్ భవ". ఈ సినిమాకు ఎం.పూర్ణానంద్ దర్శకత్వం వహించారు. త్రిపుర క్రియేషన్స్ పతాకంపై నిర్మాత వంకాయలపాటి మురళీకృష్ణ నిర్మించారు. ఇప్పటికే షూటింగ్ పూర్తయిన ఈ సినిమా విడుదలకు సిద్ధమైంది. ఈ చిత్రం ట్రైలర్, పాటలను హైదరాబాద్‌లోని ప్రసాద్ ల్యాబ్‌లో జరిగిన ప్రీ రిలీజ్ ఈవెంట్ కార్యక్రమంలో రిలీజ్ చేశారు.

ఈ సందర్భంగా ముఖ్య అతిథి కె.ఎల్.దామోదర్ ప్రసాద్ మాట్లాడుతూ..'కొత్త నిర్మాతలకు చిత్ర పరిశ్రమ ఎల్లప్పుడూ స్వాగతం పలుకుతూనే ఉంటుంది. అయితే కొత్త నిర్మాతలు చిత్ర పరిశ్రమ మీద కనీసం ఒక ఏడాది పాటు అవగాహన పెంచుకుని వస్తే బాగుంటుంది. దీనికి సంబంధించి ప్రొడ్యూసర్స్ కౌన్సిల్, ఛాంబర్ తరపున మేము ఎప్పటికప్పుడు కౌన్సిలింగ్ ఇస్తూనే ఉన్నాం. పెద్ద, చిన్న సినిమాల సమస్యలు, సాధ్యాసాధ్యాల గురించి ఛాంబర్‌లో చర్చించబోతున్నాం. ఇక ఈ సినిమా విషయానికి వస్తే, మంచి అభిరుచితో, మంచి కాంబినేషన్ ఆర్టిస్టులతో ఈ సినిమా తీసినట్లు అనిపిస్తోంది. తప్పకుండా ఈ చిత్రం ప్రేక్షకులను అలరిస్తుందని ఆశిస్తున్నా" అని అన్నారు.

నిర్మాత నట్టి కుమార్ మాట్లాడుతూ.. "చిన్న సినిమాల సమస్యలను తీర్చేందుకు ఇటు పరిశ్రమ, అటు రెండు తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు పూనుకోవాలి. మల్టీ ఫ్లెక్స్‌ల్లో పేదవాడు సినిమా చూసే విధంగా ఆక్యుపెన్సీలో 20 శాతం టిక్కెట్ రేట్లను 75 రూపాయలుగా నిర్ణయించాలి. ఫామిలీ అంతా కూర్చుని హాయిగా చూసుకునేలా ఈ చిత్రం ఉంటుంది" అని అన్నారు. చిత్ర దర్శకుడు ఎం.పూర్ణానంద్ మాట్లాడుతూ.. "ఫ్యామిలీ ప్యాక్ చిత్రమిది. అందరినీ ఆహ్లాదపరిచే కామెడీ, ఉంది. సోసియో ఫాంటసీగా దీనిని మలిచాం" అని తెలిపారు. ఈ చిత్రంలో ఆమని, కాశీ విశ్వనాథ్, పృథ్వీరాజ్, సత్యం రాజేష్, గెటప్ శ్రీను , తాగుబోతు రమేష్, జెమిని సురేష్, నోయల్, గుండు సుదర్శన్ కీలక పాత్రల్లో నటించారు. ఈ చిత్రానికి వినోద్ సంగీతమందించారు. ఈ చిత్రం ఈనెల 11న థియేటర్లలో విడుదల కానుందని మేకర్స్ ప్రకటించారు.

# ప్రభాస్ పక్కన మరోసారి తమన్నా.. కాకపోతే చిన్న ట్విస్ట్!





తమన్నా.. ఇప్పుడు వరుస ఐటెంసాంగ్‌లతో ఆడియన్స్‌లో జోష్ నింపుతున్నారు. జైలర్‌లో 'నువ్.. కావాలయ్యా' అంటూ రజనీకాంత్ సరసన స్టెప్‌లు వేశారు. తాజాగా 'ఆజ్‌కీ రాత్' అంటూ 'స్త్రీ 2'లో ఆడిపాడారు. ఇప్పుడు ప్రభాస్ సినిమాలో ఐటెం సాంగ్‌లో కనిపించనున్నట్లు వార్తలు వస్తున్నాయి. అయితే ఈ స్టార్ హీరో పక్కన తమన్నా ఇప్పటికే మూడుసార్లు హీరోయిన్‌గా చేసిన విషయం తెలిసిందే. 'బాహుబలి' రెండు భాగాలతో పాటు 'రెబల్'లోనూ ప్రభాస్ తమన్నా జంట ఆకట్టుకుంది. ఇప్పుడు వీరిద్దరి ఐటెం సాంగ్ అనేసరికి అందరిలో ఆసక్తి నెలకొంది.

ప్రభాస్ హీరోగా మారుతి దర్శకత్వంలో రానున్న చిత్రం 'ది రాజాసాబ్' . హర్రర్ కామెడీ నేపథ్యంలో ఈ సినిమా తెరకెక్కుతోంది. ఇప్పుడీ చిత్రంలో తమన్నా ఐటెం సాంగ్‌లో కనిపించనున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ పాట చిత్రీకరణ తేదీల కోసం తమన్నాతో చర్చలు జరిపినట్లు వార్తలు వస్తున్నాయి. దీనిపై అధికారిక ప్రకటన కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు.

**ఓవైపు సినిమాలు.. మరోవైపు ఐటెంసాంగ్స్**

హీరోయిన్‌లు ఓ వైపు సినిమాల్లో ప్రధానపాత్రల్లో చేస్తూనే మరోవైపు ఐటెం సాంగ్‌లతో ఆకట్టుకుంటున్నారు.



# రొటీన్ పాత్రలు చేస్తే ఏ ప్రేక్షకుడూ చూడడు: మాళవిక మనోజ్

రొటీన్ పాత్రలు చేస్తే తనకే కాదు ప్రేక్షకులకు బోర్ కొడుతుందని, ప్రతి సినిమాలో వైవిధ్యమైన పాత్రల్లో చూసుకోవడమే తనకు ఇష్టమని చెబుతోంది కథానాయిక మాళవిక మనోజ్ . సుహాస్‌తో కలిసి ఆమె నటించిన యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ 'ఓ భామ అయ్యో రామా' . రామ్ గోదల దర్శకుడు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ మూవీ జులై 11న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా తెలుగు తెరకు పరిచయమవుతున్న మాళవిక పంచుకున్న ఆసక్తికర విషయాలు..

**అలా అవకాశం..**

"తమిళంలో నటించిన 'జో'లో నా అభినయం చూసి దర్శకుడు రామ్ 'ఓ భామ అయ్యో రామ' కోసం అడిగారు. కథ వినగానే నాకు ఎంతో నచ్చింది. చాలా డిఫరెంట్‌గా అనిపించింది. గతంలో నేను చేసిన సినిమాల్లో విలేజ్ సింపుల్ గర్ల్‌గా చేశాను. ఇందులో నా పాత్ర మోడ్రన్, హైపర్, యాటిట్యూడ్‌తో ఉంటుంది. నేను పోషించిన సత్యభామ పాత్ర నా నిజ జీవితానికి చాలా దూరంగా ఉంటుంది. తెలుగు రాకపోయినా.. దాని భావం అర్థం చేసుకుని నటించాను"

**భయం వేసినా చేశాను..**

"నాకు స్విమ్మింగ్ రాకపోయినా.. ఓ సన్నివేశంలో షూటింగ్ వాయిదా పడటం ఇష్టం లేక భయపడుతూనే స్విమ్ చేశాను. నాకెప్పుడూ డిఫరెంట్‌గా ఛాలెంజ్ విసిరే పాత్రలు చేయాలని ఉంటుంది. రొటీన్ పాత్రలు చేస్తే నాకే కాదు ఆడియన్స్‌కు కూడా బోర్ కొడుతుంది. నన్ను నేను ప్రతి సినిమాలో వైవిధ్యమైన పాత్రల్లో చూసుకోవడమే నాకు ఇష్టం. నాలాగే సుహాస్ కూడా ఎంతో హార్డ్‌వర్క్ చేస్తాడు. సెట్‌లో కేవలం సినిమా విషయాలే మాట్లాడతాడు"

**సరికొత్త ఫీలింగ్ ఇచ్చే లవ్ సీన్స్..**

"ఇప్పటికే చాలా సినిమాల్లో ప్రేమ సన్నివేశాలు చూసినా, ఇందులో ఫీల్ కొత్తగా ఉంటుంది. తప్పకుండా అందరూ ఎంజాయ్ చేస్తారు. ఎంటర్‌టైన్ అవుతారు. ఇక నా కుటుంబం విషయానికొస్తే, సినిమా నేపథ్యం లేని ఫ్యామిలీ నాది. సినిమాల్లో నటించడం గర్వంగా ఉంది. కొత్త కథల ఎంపిక విషయంలో ఆచితూచి వ్యవహరిస్తున్నా. నాకు సౌకర్యవంతంగా ఉండే సినిమాలు చేస్తున్నా. ఫలానా పాత్రకు నేను సరిపోతానని అనుకున్నప్పుడే ఒప్పుకొంటున్నాను. గ్లామరస్ రోల్స్.. చేయాలా వద్దా? అనే నిబంధన నాకు లేదు. నాకు నచ్చని పాత్రలు నేను చేయను" అని చెప్పుకొచ్చింది.




## ఐదో యూత్ వన్డే.. ఇంగ్లాండ్ చేతిలో భారత్ చిత్తు.. అయినా సిరీస్ మనదే

**వోర్సెస్టర్:** ఇంగ్లాండ్ అండర్19 జట్టుతో జరిగిన ఐదో (చివరి) యూత్ వన్డేలో భారత్ ఓటమిపాలైంది. అయినా, ఈ సిరీస్‌ను భారత్ 32తో కైవసం చేసుకుంది. తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 210 పరుగులు చేసింది. ఆర్ఎస్ అంబరీష్ (66; 81 బంతుల్లో 6 ఫోర్లు) ఒక్కడే రాణించాడు. గత మ్యాచ్‌లో మెరుపు సెంచరీతో అలరించిన వైభవ్ సూర్యవంశీ (33; 42 బంతుల్లో) ఈసారి భారీ స్కోరు చేయలేకపోయాడు. కెప్టెన్ ఆయుష్ మాత్రే (1), విహాన్ మల్హోత్రా (1) నిరాశపర్చారు. హర్వాన్ష్ (24), కనిష్క్ చౌహాన్ (24), రాహుల్ కుమార్ (21) పరుగులు చేశారు.

అనంతరం ఈ లక్ష్యాన్ని ఇంగ్లాండ్ 31.1 ఓవర్లలోనే 3 వికెట్లు కోల్పోయి ఛేదించింది. బెన్ మేయస్ (82*; 76 బంతుల్లో 11 ఫోర్లు, 1 సిక్స్), బెన్ డాకిన్స్ (66; 53 బంతుల్లో 9 ఫోర్లు, 3 సిక్స్‌లు), థామస్ (49*; 37 బంతుల్లో 7 ఫోర్లు, 1 సిక్స్) అదరగొట్టారు. భారత బౌలర్లలో నమన్ పుష్పక్ 2, దీపేశ్ దేవేంద్రన్‌కు ఒక్కో వికెట్ దక్కింది. ఈ సిరీస్‌లో మొదటి, మూడు, నాలుగు మ్యాచ్‌ల్లో భారత్ విజయం సాధించిన సంగతి తెలిసిందే.




# సీక్రెట్‌గా క్రికెట్ ఆడి.. కష్టాలకు ఎదురొడ్డి.. ఎడ్జ్‌బాస్టన్ హీరో ఆకాశ్ దీప్ స్టోరీ ఇదీ

ఆకాశ్ దీప్.. ప్రస్తుతం భారత క్రికెట్ వర్గాల్లో ఇతని గురించే చర్చ జరుగుతోంది. ఇంగ్లాండ్ గడ్డపై ఆడిన తొలి టెస్టులోనే సత్తాచాటడమే ఇందుక్కారణం. ఎడ్జ్‌బాస్టన్‌లో ఇంగ్లాండ్‌తో జరిగిన రెండో టెస్టులో అనూహ్యంగా తుది జట్టులోకి వచ్చిన ఆకాశ్.. అసాధారణ ప్రతిభ కనబర్చాడు. రెండు ఇన్నింగ్స్‌ల్లో కలిపి 10 వికెట్లు పడగొట్టి భారత్ చరిత్రాత్మక విజయం సాధించడంలో కీలకపాత్ర పోషించాడు. ఈ ప్రదర్శనను క్యాన్సర్‌తో బాధపడుతున్న తన సోదరి (అక్క)కి అంకితమిస్తున్నట్లు అతను చెప్పాడు.

**ఎడ్జ్‌బాస్టన్‌లో హీరోగా నిలిచిన ఆకాశ్..**

ఈ స్థాయికి చేరుకోవడానికి ఎంతో కష్టపడ్డాడు. భారత్‌కు ఆడాలనే తన కల సాకారం చేసుకోవడంలో ఎన్నో ఒడుదొడుకులు ఎదురైనా వెనకడుగు వేయలేదు. బిహార్‌లోని సస్‌రాంలో క్రీడా నేపథ్యంలేని పేద కుటుంబంలో జన్మించిన ఆకాశ్.. ఓర్పుతో కష్టాలను అధిగమించి టీమ్ఇండియాకు ఆడే స్థాయికి ఎదిగాడు. భారత జట్టుకు ఆడాలని చిన్ననాటి నుంచే కలలు కన్నా పేద కుటుంబం కావడంతో క్రికెట్ ఆడటాన్ని ఆకాశ్ తండ్రి ప్రోత్సహించలేదు. క్రికెట్ ఆడితే భవిష్యత్ ఉండదని, ప్రభుత్వ ఉద్యోగాల కోసం సన్నద్ధమై జీవితంలో స్థిరపడాలని సూచించారు. 'బిహార్‌లో క్రికెట్ ఆడటాన్ని నేరంగా చూస్తారు. ఎంతోమంది తల్లిదండ్రులు వారి పిల్లలను నాతో కలవొద్దని హెచ్చరించారు. అతను క్రికెట్ మాత్రమే ఆడతాడు. మీ చదువులు పాడవుతాయి అని వారికి చెప్పేవారు. నేను సీక్రెట్‌గా క్రికెట్ ఆడేవాణ్ని' అని ఆకాశ్ ఓ సందర్భంలో చెప్పాడు.

**ఆర్నెళ్లలో తండ్రి, సోదరుడు..**

**మూడేళ్లు ఆటకు దూరం**

బిహార్‌లో ఉంటే క్రికెట్‌పై దృష్టి పెట్టలేనని భావించిన ఆకాశ్.. పశ్చిమ బెంగాల్‌లోని దుర్గాపుర్‌కు మకాం మార్చాడు. అక్కడికి వెళ్లిన తర్వాత బ్యాటర్ నుంచి ఫాస్ట్‌బౌలర్‌గా మారి క్లబ్ క్రికెట్ ఆడటం ప్రారంభించాడు. ఇలాంటి తరుణంలో ఆకాశ్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఆర్నెళ్ల వ్యవధిలో తండ్రి, సోదరుడు (అన్న) అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో తల్లి బాగోగులు, కుటుంబ బాధ్యతలను చూసుకోవడానికి తిరిగి సొంత ఊరుకు చేరుకున్నాడు. దీంతో మూడేళ్లు ఆటకు దూరంగా ఉన్నాడు. తర్వాత తన లక్ష్యం నెరవేర్చుకోవడం కోసం తిరిగి దుర్గాపుర్ చేరుకున్నాడు. అనంతరం కోల్‌కతాకు వెళ్లి బెంగాల్ జట్టులో భాగంగా మారాడు. 2019లో రంజీ ట్రోఫీలో అరంగేట్రం చేశాడు. ఆ సీజన్‌లో 35 వికెట్లు పడగొట్టి బెంగాల్ రన్నరప్‌గా నిలవడంలో కీలకపాత్ర పోషించాడు. 2021లో ఐపీఎల్‌లోని ఆర్సీబీకి ఆడే అవకాశం దక్కించుకున్నాడు. తర్వాత ఆకాశ్ వెనుదిరిగి చూడలేదు. 2024లో స్వదేశంలో ఇంగ్లాండ్‌తో జరిగిన టెస్టు సిరీస్‌లో అరంగేట్రం చేశాడు. తర్వాత రెగ్యులర్‌గా భారత జట్టులో భాగంగా ఉంటున్నాడు.

**ఆశా కిరణంలా**

28 ఏళ్ల ఆకాశ్ ముమ్ముందు ఇదే జోరు కొనసాగించాలని టీమ్ఇండియా మేనేజ్‌మెంట్ ఆశిస్తోంది. ఎందుకంటే ఫిట్‌నెస్ సమస్యల దృష్ట్యా బుమ్రా ఎక్కువ మ్యాచ్‌లు ఆడలేకపోతున్నాడు. షమి కూడా చాలాకాలంగా జట్టుకు దూరంగా ఉన్నాడు. ఇలాంటి తరుణంలో భారత్‌కు ఆశాకిరణంలా కనిపిస్తున్నాడు ఆకాశ్. ఎడ్జ్‌బాస్టన్ టెస్టు బుమ్రా అందుబాటులో లేని వేళ సిరాజ్‌తో చక్కటి సమన్వయంతో చేసుకుంటూ ఆకాశ్ అదరగొట్టాడు. ఇప్పుడు అతడిని పక్కన పెట్టే పరిస్థితి లేదు. భవిష్యత్‌లోనూ ఆకాశ్ ఇదే జోరు కొనసాగిస్తే టీమ్ఇండియాకు మరో సూపర్ స్టార్ అవుతాడని విశ్లేషకులు ఆశిస్తున్నారు.



## 400 వద్దనుకున్న వియాన్ ముల్డర్... బ్రియాన్ లారా ప్రపంచ రికార్డు సేఫ్

**బులవాయో:** జింబాబ్వేతో జరుగుతున్న రెండో టెస్టులో సౌతాఫ్రికా కెప్టెన్ వియాన్ ముల్డర్ (367*; 334 బంతుల్లో 49 ఫోర్లు, 4 సిక్స్‌లు) దంచికొట్టి ట్రిపుల్ సెంచరీ బాదేశాడు. అయితే, 21 ఏళ్లుగా టెస్టుల్లో చెక్కుచెదరకుండా ఉన్న ప్రపంచ రికార్డును బ్రేక్ చేసే ఛాన్స్‌ను ముల్డర్ వద్దనుకున్నాడు. అతను మరో 34 రన్స్ చేస్తే వెస్టిండీస్ దిగ్గజం బ్రియాన్ లారా (400*) రికార్డును బ్రేక్ చేసేవాడు. కానీ, తొలి ఇన్నింగ్స్‌లో జట్టు స్కోరు 626/5 వద్ద డిక్లేర్ చేశాడు. 2004లో ఇంగ్లాండ్‌పై లారా 400 పరుగులు చేసి అజేయంగా నిలిచిన సంగతి తెలిసిందే. అప్పటి నుంచి ఆ రికార్డు చెక్కుచెదరలేదు. కొంతమంది ఆటగాళ్లు 400 చేరువకు వచ్చినా ఔటైపోయారు. ఇన్నాళ్లకు ఆ రికార్డు బద్దలు కొట్టే ఛాన్స్ వచ్చినా ముల్డర్ ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసి అందర్నీ ఆశ్చర్యానికి గురిచేశాడు.

ఈ మ్యాచ్‌లో దక్షిణాఫ్రికాకు సారథిగా ఉన్న ముల్డర్ 264 ఓవర్‌నైట్ స్కోరుతో రెండో రోజు, సోమవారం ఆటను ప్రారంభించాడు. 297 బంతుల్లోనే అతను ట్రిపుల్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఈ క్రమంలోనే టెస్టుల్లో రెండో వేగవంతమైన ట్రిపుల్ సెంచరీ చేసిన బ్యాటర్‌గా నిలిచాడు. అంతేకాకుండా టెస్టు కెప్టెన్సీ అరంగేట్రంలోనే 300 పరుగులు చేసిన తొలి సారథిగా రికార్డు సృష్టించాడు. ఆషీమ్ ఆమ్లా (311*)ను అధిగమించి టెస్టుల్లో ఒక ఇన్నింగ్స్‌లో అత్యధిక రన్స్ చేసిన సౌతాఫ్రికా బ్యాటర్‌గా నిలిచాడు. మహ్మద్ హనీఫ్ (337, వెస్టిండీస్‌పై, 1958)ను అధిగమించి విదేశీ గడ్డపై అత్యధిక పరుగులు చేసిన పర్యాటక ఆటగాడిగానూ రికార్డు సృష్టించాడు. ఒక టెస్టు మ్యాచ్‌లో ఎక్కువ పరుగులు చేసిన సౌతాఫ్రికా బ్యాటర్‌గానూ ముల్డర్ రికార్డులకెక్కాడు. అంతకుముందు ఈ ఘనత గ్రేమ్ స్మిత్ (362, ఇంగ్లాండ్‌పై) ఉండేది.

**టెస్టుల్లో ఒక ఇన్నింగ్స్‌లో అత్యధిక పరుగులు చేసిన టాప్ - 5 ఆటగాళ్లు**

**బ్రియాన్ లారా (వెస్టిండీస్) - 400*, ఇంగ్లాండ్‌పై, 2004**
**మాథ్యూ హేడెన్ (ఆస్ట్రేలియా) - 380, జింబాబ్వేపై, 2003**
**బ్రియాన్ లారా (వెస్టిండీస్) - 375, ఇంగ్లాండ్‌పై, 1994**
**మహేల జయవర్దెనె (శ్రీలంక) - 374, సౌతాఫ్రికాపై, 2006**
**వియాన్ ముల్డర్ (సౌతాఫ్రికా) - 367*, జింబాబ్వేపై, 2025**

## శాంతించిన వైభవ్ సూర్యవంశీ.. విధ్వంసం డోసు కాస్త తగ్గింది..!

ఇంగ్లండ్ పర్యటనలో భారత యువ చిచ్చరపిడుగు వైభవ్ సూర్యవంశీ తొలిసారి శాంతించాడు. ఇవాళ (జులై 7) జరుగుతున్న ఐదో యూత్ వన్డేలో 42 బంతులు ఎదుర్కొని 3 ఫోర్లు, 2 సిక్సర్ల సాయంతో, 78.57 స్ట్రయిక్‌రేట్‌తో 33 పరుగులు చేశాడు. ఈ సిరీస్‌లో వైభవ్ ఇంత తక్కువ స్ట్రయిక్‌రేట్‌తో బ్యాటింగ్ చేయడం ఇదే మొదటిసారి. ఐదు మ్యాచ్‌ల ఈ సిరీస్‌లో వైభవ్ తొలి నాలుగు మ్యాచ్‌ల్లో 130కి పైగా స్ట్రయిక్‌రేట్‌తో పరుగులు చేశాడు.తొలి మ్యాచ్‌లో 19 బంతుల్లో 3 ఫోర్లు, 5 సిక్సర్ల సాయంతో 48 పరుగులు చేసిన వైభవ్.. రెండో వన్డేలో 34 బంతుల్లో 5 ఫోర్లు, 3 సిక్సర్ల సాయంతో 45 పరుగులు.. మూడో వన్డేలో 31 బంతుల్లో 6 ఫోర్లు, 9 సిక్సర్ల సాయంతో 86 పరుగులు.. నాలుగో వన్డేలో ఆకాశమే హద్దుగా చెలరేగి 78 బంతుల్లో 13 ఫోర్లు, 10 సిక్సర్ల సాయంతో ఏకంగా 143 పరుగులు చేశాడు. ఈ సిరీస్ వైభవ్ విధ్వంసం ధాటికి ఇంగ్లండ్ యువ బౌలర్లు బెంబేలెత్తిపోయారు. వైభవ్ ప్రతి మ్యాచ్‌ల కనీసం రెండైనా సిక్సర్లు కొట్టాడు.

ఇంగ్లండ్ పర్యటనలో వైభవ్ తొలిసారి శాంతించడంతో భారత్ స్వల్ప స్కోర్‌కే పరిమితమైంది. ఇవాళ జరుగుతున్న ఐదో వన్డేలో తొలుత బ్యాటింగ్ చేసిన యంగ్ ఇండియా నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 210 పరుగులు మాత్రమే చేసింది. ఆర్ఎస్ అంబ్రిష్ (66) అజేయ అర్ధ శతకంతో రాణించి టీమిండియాకు ఈ మాత్రం స్కోరైనా అందించాడు. జట్టులో నెక్స్ హైయ్యెస్ట్ స్కోర్ వైభవ్‌దే.

మిగతా ఆటగాళ్లలో రాహుల్ కుమార్ (21), హర్వంశ్ పంగాలియా (24), కనిశ్క్ చౌహాన్ (24), యుద్ధజిత్ గుహా (10) రెండంకెల స్కోర్లు చేయగా.. ఆయుశ్ మాత్రే (1) వైఫల్యాల పరంపరను కొనసాగించాడు. మరో స్టార్ బ్యాటర్ విహాన్ మల్హోత్రా (1) కూడా ఈ మ్యాచ్‌లో విఫలమయ్యాడు. ఇంగ్లండ్ బౌలర్లలో ఫ్రెంచ్, ఆల్బర్ట్ చెరో 2 వికెట్లు తీయగా.. ఫిర్బాంక్, మోర్గాన్, గ్రీన్, ఎకాంశ్ సింగ్ తలో వికెట్ తీశారు.

అనంతరం స్వల్ప లక్ష్య ఛేదనకు దిగిన ఇంగ్లండ్ విజయం దిశగా అడుగులు వేస్తుంది. 21 ఓవర్ల తర్వాత ఆ జట్టు 3 వికెట్ల నష్టానికి 125 పరుగులు చేసింది. బెన్ డాకిన్స్ (66) అర్ధ సెంచరీతో రాణించగా.. బెన్ మేస్ (45) ఇంగ్లండ్‌ను గెలుపు దిశగా తీసుకెళ్తున్నాడు. మేస్‌కు జతగా కెప్టెన్ రూ (2) క్రీజ్‌లో ఉన్నాడు.

కాగా, ఈ సిరీస్‌ను భారత్ ఇదివరకే కైవసం చేసుకుంది. తొలి నాలుగు మ్యాచ్‌ల్లో భారత్ మూడింట విజయాలు సాధించింది. చివరిదైన ఈ మ్యాచ్‌లో ఓడినా టీమిండియాకు ఒరిగేదేమీ ఉండదు. ఈ సిరీస్‌లో ఇంగ్లండ్ రెండో వన్డేలో మాత్రమే నెగ్గింది. వన్డే సిరీస్ అనంతరం భారత్ ఇంగ్లండ్‌తో రెండు మ్యాచ్‌ల యూత్ టెస్ట్ సిరీస్ ఆడనుంది. తొలి టెస్ట్ జులై 12 నుంచి 15 వరకు బెకెన్హామ్‌లో జరుగనుంది.




## 600+టార్గెట్ ఉన్న సందర్భాల్లో ఇంగ్లాండ్ పరిస్థితి ఇదీ..

ఇంగ్లాండ్‌తో తొలి టెస్టులో 371 పరుగులను లక్ష్యంగా ఉంచినా భారత్‌కు విజయం వరించలేదు. ఇప్పుడు రెండో మ్యాచ్‌లో ఏకంగా 600+ పరుగులను టార్గెట్‌గా పెట్టి.. కీలకమైన మూడు వికెట్లు తీసి ఇంగ్లాండ్‌పై టీమ్ఇండియా పట్టు సాధించింది. ఎడ్జ్‌బాస్టన్‌లో తొలి విక్టరీ దక్కాలంటే చివరి వికెట్ పడే వరకూ ప్రత్యర్థిని తేలిగ్గా తీసుకోవద్దని గత చరిత్ర చెబుతోంది. ఇంగ్లాండ్ డ్రా వైపు వెళ్తుందా? అంటే చెప్పలేం. ఇప్పటి వరకైతే వారు 'బజ్‌బాల్'నే ఫాలో అవుతున్నారు.

**మనకు తిరుగులేదు..**

టీమ్ఇండియా టెస్టు చరిత్రలో.. 500 నుంచి 600 పరుగుల మధ్య లక్ష్యాన్ని ఉంచి ఒక్కసారి కూడా ఓడిపోలేదు. 10 టెస్టుల్లో 9 విజయాలను నమోదు చేసింది. ఒక్క దానిని డ్రా చేసుకుంది. 2009లో న్యూజిలాండ్‌కు 617 పరుగులను లక్ష్యంగా నిర్దేశించింది. కానీ, కివీస్ 281/8 స్కోరుతో ఐదో రోజును ముగించడంతో డ్రా అయ్యింది. అదీనూ న్యూజిలాండ్ సొంతగడ్డపైనే. ఇప్పుడు ఇంగ్లాండ్ పిచ్‌పైనే టీమ్ఇండియా 600+ టార్గెట్‌ను ఉంచింది. ఇప్పటికే మూడు వికెట్లు తీయడంతో ఇవాళ ఆఖరి రోజు ఏడు వికెట్లు పడగొడితే విజయం మనదే. అయితే, తొలి ఇన్నింగ్స్ మాదిరిగా భారీ భాగస్వామ్యం నమోదు కాకుండా చూడాలి. జేమీ స్మిత్ హ్యారీ బ్రూక్ రోజంతా ఆడేసే బ్యాటర్లు. వీరిని త్వరగా ఔట్ చేస్తే మ్యాచ్ టీమ్ఇండియాదే. ఇప్పుడిక భారమంతా బౌలర్లదే. సిరాజ్, ఆకాశ్ దీప్ మంచి రిథమ్‌లో ఉన్నారు. స్పిన్‌కు అనుకూలిస్తే మాత్రం జడేజా, సుందర్‌ను ఆపడం ఇంగ్లాండ్‌కు పెద్ద సవాలే అవుతుంది.

**ఇంగ్లాండ్‌కు కష్టమే..**

ఆతిథ్య జట్టు ఇంగ్లాండ్‌కు గతంలో వంద ఓవర్లలోనే 600 పైచిలుకు పరుగులు చేసిన అనుభవం ఉంది. కానీ, అది తొలి ఇన్నింగ్స్. అప్పుడు పెద్దగా ఒత్తిడి ఉండదు. కానీ, రెండో ఇన్నింగ్స్.. అదీనూ ఐదో రోజు ఛేదించడమంటే తేలికేం కాదు. ఇప్పుడు భారత్‌పై ఇంకా 536 పరుగులు చేయాల్సి ఉంది. కీలకమైన బెన్ డకెట్, జాక్ క్రాలీ, రూట్ వికెట్లను చేజార్చుకుంది. ఇంతకుముందు 370+ లక్ష్యాలను మాత్రమే ఇంగ్లాండ్ అలవోకగా ఛేదించింది. అది కూడా టీమ్ఇండియాపైనే కావడం గమనార్హం. కానీ, ఇలా 600+ స్కోరు ఉన్నప్పుడు మాత్రం ఆ జట్టుకు అత్యధికంగా ఓటములే ఎదురయ్యాయి. ఒక్కసారి మాత్రమే డ్రా చేసుకోగలిగింది. బజ్‌బాల్ ఆడటం మొదలు పెట్టిన తర్వాత కూడా ఆ జట్టుకు (2024లో) ఓటమి తప్పలేదు.

**600+ టార్గెట్ ఉన్న సందర్భాల్లో ఇంగ్లాండ్ పరిస్థితి ఇదీ..**

**708: ఓవల్ వేదికగా 1934లో ఆసీస్ చేతిలో ఓటమి**
**696: డర్బన్ వేదికగా 1939లో దక్షిణాఫ్రికాతో మ్యాచ్ డ్రా**
**689: మెల్‌బోర్న్ వేదికగా 1920లో ఆస్ట్రేలియా చేతిలో ఓటమి**
**659: సిడ్నీ వేదికగా 1920లో ఆసీస్ చేతిలో ఓటమి**
**658: హామిల్టన్ వేదికగా 2024లో కివీస్ చేతిలో పరాభవం**
**648: బ్రిస్బేన్ వేదికగా 2006లో ఆసీస్ చేతిలో ఓటమి**
**628: బ్రిడ్జ్‌టౌన్ వేదికగా 2019లో విండీస్ చేతిలో ఓటమి**
**617: జార్జ్‌టౌన్ వేదికగా 1930లో విండీస్ చేతిలో ఓటమి**
**605: సిడ్నీ వేదికగా 1924లో ఆసీస్ చేతిలో పరాభవం**
**601: లార్డ్స్ వేదికగానే 1950లో విండీస్ చేతిలో ఓటమి**

